# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శనివారం, 16 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 17 పేజీలు 08 వెల : 6/-


## ముగిసిన ట్రంప్-పుతిన్ భేటీ..



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
ప్రపంచ దేశాలన్నీ ఉత్కంఠగా ఎదురుచూసిన అమెరికా, రష్యా అధ్యక్షులు ట్రంప్, పుతిన్‌ల భేటీ ముగిసింది. అమెరికాలోని అలస్కా ఈ సమావేశానికి వేదికైంది. రెండున్నర గంటలపైగా ఈ భేటీ సాగింది. అమెరికా తరఫున అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ శాఖ మంత్రి మైక్రో రూబియో, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, రష్యా తరఫున విదేశాంగ శాఖ మంత్రి సర్గెయ్ లావ్రోవ్, విదేశాంగ విధాన సలహాదారు యురి యుషకోవ్ పాల్గొన్నారు. ఇరు దేశాల నుంచి ముగ్గురు చొప్పున పాల్గొన్నారు. తొలుత ట్రంప్, పుతిన్ మధ్యే చర్చలు జరుగుతాయని వార్తలు వచ్చినప్పటికీ ఇరుదేశాల ప్రతినిధుల బృందం ఈ భేటీలో పాల్గొంది. వీరి భేటీ ముగిసినట్లు వైట్‌హౌస్, క్రెమ్లిన్‌లు ప్రకటించాయి. అంతకు ముందు తొలుత ఇద్దరు నేతలు అలాస్కాలోని యాంకరేజ్‌కు చేరుకున్నారు. అక్కడ పుతిన్‌కు ట్రంప్ స్వాగతం పలికారు. ఇరువురు నేతలు కరచాలనం చేసుకొని ట్రంప్‌కు చెందిన వాహనంలో సమావేశ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఇరువురు నేతలను మీడియా పలు ప్రశ్నలు అడిగినప్పటికీ సమాధానం చెప్పకుండానే వెళ్లారు. ప్రపంచ దేశాలన్నీ ఈ భేటీని అత్యంత ఆసక్తిగా గమనించాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రకటన వెలువడుతుందోనని ఉత్కంఠగా ఎదురుచూశాయి. మరోవైపు అలస్కాలో వందలాది అమెరికన్లు ఒక్క చోటుకి చేరి ప్లకార్డులు ప్రదర్శించారు. అధ్యక్షుడు ట్రంప్‌నకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో అటు పుతిన్‌కు గానీ, ఇటు రష్యాకు గానీ వ్యతిరేకంగా ఎలాంటి ప్లకార్డులు దర్శనమివ్వక పోవడం గమనార్హం. మరోవైపు వీరి భేటీ నేపథ్యంలో అమెరికా స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుదుపునకు లోనయ్యాయి. హై రికార్డ్స్ నుంచి కింద పడ్డాయి. యూఎస్ బాండ్లు, డాలర్ విలువ తగ్గింది.



## తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్..

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
తెలంగాణకు IMD ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ఛాన్స్ ఉంది . భారీ ఉరుములతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వర్షం పడుతోంది. అటు బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం , విశాఖపట్నం, మన్యం, అల్లూరి, విజయనగరం, ఇలాంటి జిల్లాలలో అతి భారీ వర్షాలు పడబోతున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ నిజామాబాద్ భూపాలపల్లి ములుగు కొత్తగూడెం, కామారెడ్డి అలాగే సిరిసిల్ల జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## ఒక్క చుక్కా వదలం..

### గోల్కొండ కోట వద్ద పంద్రాగస్టు ప్రసంగంలో సీఎం రేవంత్ రెడ్డి

- కృష్ణా, గోదావరిలో శాశ్వత హక్కులు సాధిస్తాం.. ప్రజల్లో సెంటిమెంట్ రగిల్చేందుకు కొందరి కుట్రలు
- ఎవరెన్ని ఎత్తులు వేసినా చిత్తు చేస్తాం
- ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ విజన్ 2047 పత్రం
- సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన..
- స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
'కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా సాధించే విషయంలో కాంగ్రెస్ప్రభుత్వం రాజీ పడదు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. జలాల్లో శాశ్వత హక్కులు సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఇందులో ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా చిత్తు చేస్తాం. ప్రజల దృష్టి మరల్చేందుకు సెంటిమెంట్ను రగిలించాలని కొందరు చేస్తున్న కుట్రలను తిప్పికొడతాం. అందుకోసం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలి'అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోల్కొండ కోటపై ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గురించి దాదాపు గంటపాటు ప్రసంగించారు. గత పాలకులు రూ. లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు కూలిపోయి ఆ నిధులు గోదాట్లో కలిసిపోయినా, ఆ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు రాకున్నా ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపామని సీఎం తెలిపారు. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన.. రేవంత్ రెడ్డిఅన్నారు. 'నేను సిఎంగా బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. మా ఆలోచనలో స్పష్టత, పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకొని అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని ఎంచుకుని 20 నెలల్లోనే దేశానికి రోల్ మోడల్గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, రూ.13 వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. రాష్ట్రంలో 20 నెలల కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణను దేశానికే రోల్మోడల్గా నిలిపామని సీఎం ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. అత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద 70,11,184 మంది రైతులకు సాయం అందించాం. 7,178 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి చివరి గింజ వరకు కొన్నాం సన్నాలకు క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు సంక్షేమానికి రూ.1.13 లక్షల కోట్లు ఖర్చు చేశాం. రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారూ.

### 13 వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం

పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు అందుబాటు ధరల్లో నిత్యవసరాలు అందించే ఉద్దేశంతోనే రేషన్ షాపుల ద్వారా 'సన్న బియ్యం' పంపిణీని ప్రారంభించామన్నారు. రూ.13 వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక అయిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ఏడాది జూలై 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామని

మిగతా 8లో..

## సింధు జలాలపై చర్చల్లేవ్

- భారత భూభాగాలకు మళ్లించాలన్న ఆలోచనల్లో మార్పు లేదు
- సింధు జలాలపై సంపూర్ణ అధికారం భారత్‌దే
- ఆ ఒప్పందం పునరుద్ధరణ ఎప్పటికీ జరగదు
- 100ఏళ్లుగా ఆర్ఎస్ఎస్ చేస్తున్న దేశసేవ అద్భుతం
- రైతులకు వ్యతిరేకంగా చేపట్టే ఎలాంటి చర్యలకైనా నేను అడ్డుగోడలా నిలబడుతా
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ :** భారత 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిష్ఠాత్మకమైన ఎర్రకోట బురుజులు మీదుగా ప్రధాని నరేంద్రమోడీ దేశానికి కీలక సందేశాన్ని ఇచ్చారు. అన్నిరంగాల్లో స్వావలంబన సాధించే విధంగా సమగ్రాభివృద్ధికి కృషి, రక్షణ రంగంలో స్వయం సమృద్ధి, దేశాన్ని ఎటువంటి ముప్పు నుంచి అయినా రక్షించేందుకు మిషన్ సుదర్శన్ చక్ర, దేశంలో యువతకు పలు అవకాశాలు కల్పించే యువశక్తి వంటి పలు పథకాలను ప్రకటించారు. 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారంనాడు ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం దాదాపు 103 నిముషాలపాటు ప్రధాని మోడీ ప్రసంగించారు. పలు అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాబోయే పదేళ్లలో అంటే 2035 నాటికి దేశ రక్షణ కోసం అపూర్వ రక్షణ కవచం సిద్ధం కాగలదని ప్రకటించారు. అదే మిషన్ సుదర్శన్ చక్ర అన్నారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుని స్ఫూర్తితో సుదర్శన్ చక్ర మార్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రధాని తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేసేదే సుదర్శన్ చక్ర ఆయుధ వ్యవస్థ అని, వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతిక నైపుణ్యంతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ దేశ సరిహద్దులతో పాటు, దేశంలోని కీలక ప్రాంతాలకూ కవచంలా కాపాడుతుందన్నారు. సుదర్శన్ చక్ర బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా నిలుస్తుందని, అత్యాధునిక నిఘా, సైబర్, దేశంలో కీలక ప్రదేశాల రక్షణ తో పాటు రక్షణ రంగంలో ప్రభుత్వ రంగ సంస్థల పరిశోధనలు, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు కూడా దీనిలో భాగం కాగలవన్నారు. 2008 ముంబై దాడుల అనంతరం సమీకృత భద్రతా వ్యవస్థ అవసరం హెచ్చిందని ప్రధాని వివరించారు. ప్రధాని తన ప్రసంగంలో ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత సైనిక రంగాల కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఏప్రిల్ 22న పహల్గాంలో టెర్రరిస్టుల దాడితో ప్రపంచం ఎలా దిగ్భ్రమకు గురైందో వివరించారు. పాకిస్తాన్ కు దీటుగా జవాబు ఇచ్చామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా రక్షణ దళాలకు పూర్చి స్వేచ్ఛ ఇచ్చిన విషయాన్ని వివరించారు. అణు బెదిరింపులు, బ్లాక్ మెయిల్ కు లొంగేదిలేదు పాకిస్తాన్ ను నేరుగా ప్రస్తావిస్తూ, భారతదేశం ఇకపై అణు బెదిరింపులకు, బ్లాక్ మెయిల్ హెచ్చరికలను సహించబోదని మోడీ హెచ్చరిక జారీ చేశారు. సింధు జలాల ఒప్పందం భారత దేశ ప్రయోజనాలకు, ముఖ్యంగా భారతీయ రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉందని, ఈ విషయంలో భారత నిరంతర వైఖరి ఇదేనని పునరుద్ఘాటించారు. దేశంలోకి అక్రమ వలసలు పెరగడం వల్ల ఎదురవుతున్న ముప్పును నిర్ణయాత్మకంగా పరిష్కరించవలసిన

మిగతా 8లో..

## మళ్లీ బానిసత్వంలోకి నెడుతున్న కాంగ్రెస్

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
కాంగ్రెస్ పాలకులు తెలంగాణను మళ్లీ బానిసత్వంలోకి నెడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ప్రతి చిన్న పనికి ఢిల్లీ వైపు చూడాల్సిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం కేటీఆర్ ఈ మేరకు మాట్లాడారు. ఢిల్లీ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీల నిర్వాకం వల్ల సంక్షేమం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం వెనుకబడిపోయిందని, ఐటీ పరిశ్రమలు తరలిపోతున్నాయని కేటీఆర్ ఆరోపించారు.

TIMES OF VARTHA (16-08-2025)_times of varha main (13-2).qxd 8/16/2025 8:35 AM Page 2

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
16-08-2025


## దాశరథి అగ్ని ధార కళావేదిక నిర్మాణానికి సహకరించిన పూర్వ విద్యార్థి పంజాల వీరన్న




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

స్వతంత్ర దినాన్ని పురస్కరించుకుని స్థానిక మండల కేంద్రంలోని చదువుకున్న పాఠశాలలో దాశరథి అగ్నిధార కళావేదిక నిర్మాణానికి 1990-91 పూర్వ విద్యార్థులు జయ్యారం గ్రామానికి చెందిన ఇదే పాఠశాలలో చది మిత్రుడు పంజాల వీరన్న (యుయస్ఎ) యన్ ఆర్ ఐ రూ 80000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థు లు వారు చదువుకున్న పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం చాలా ఆనందంగా ఉందని సహకారం అందించిన పంజాల వీరన్న కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి చిన్న గూడూరు మండల తహసిల్దార్ సంపత్ కుమార్ ఎంపీడీవో యాకయ్య, ఉపాధ్యాయులు సతీష్, వ్యాయామ ఉపాధ్యా యులు జక్కి నాగేష్, పూర్వ విద్యార్థు మున్వర్ బేగ్ (గంగారం ఎంపీడీవో) దోసపాటి మల్లయ్య (ప్రభుత్వం ఉపాధ్యాయులు) శ్రీను, రాము, రాములు, వెంకటేశ్వర్లు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో భవనంలో ఘనంగా జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు ల జన్మదిన వేడుకలను పురస్కరించుకొని టీఎన్జీవో భవనంలో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. వారిద్దరూ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కోశాధికారి అనుముల సతీష్ కుమార్ ,ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి, రామ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,కార్యదర్శి అజయ్ ప్రశాంత్ లు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీఎన్జీవో భవనంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఎగురవేసిన గడియారం శ్రీహరి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.మంచిర్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ జెండా ను తన చేతుల మీదుగా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .ఎందరో త్యాగ మూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని, వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని, అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు. వారందరికీ మనం రుణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, కోశాధికారి అనుముల సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు తిరుపతి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్,ప్రశాంత్ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ పునస్కారం అందుకున్న గడియారం శ్రీహరి

### హర్కా వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

నాయబ్ తహసిల్దార్ గా ప్రజలకు సేవలు అందిస్తున్నందుకుగాను జిల్లా ఉత్తమ అధికారిగా పునస్కారం అందుకున్న టీఎన్జీవో అధ్యక్షులు జిల్లా టీజీఈజేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి ఎన్నికయ్యారు. జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధికారి గా పునస్కార ప్రశంస పత్రం నాయబ్ తహసిల్దార్ గడియారం శ్రీహరి అందుకున్నారు.ఈ పునస్కారం అందుకున్న సందర్భంగా టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, కోశాధికారి అనుముల సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి, రామ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,కార్యదర్శి అజయ్ ప్రశాంత్ పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-






పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణం, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు,ప్రజలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగుర వేయగా, ముఖ్య అతిథులుగా వివిధ రాజకీయ పార్టీల నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ హాజరైయ్యారు. అనంతరం మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మి కులకు సబ్బులు, నూనె పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, మేనేజర్ పి రాజేశ్వరి, రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎంఎ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ అధికారులు,బిల్లు కలెక్టర్ మెప్మా విభాగం ఇంచార్జ్, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రఘురాం, 24 వార్డుల రిసోర్స్ పర్సన్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పాల్గొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ కె శశిధర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీలు, వర్తక, వాణిజ్య సంఘాలు, స్వచ్ఛంద, ఇతర సంఘాలు, పట్టణ ప్రజలు వాడవాడలా,మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, టీబీజీకేఎస్‌యూ నియన్ కార్యాలయంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మార్కెట్ ప్రాంతంలో కల సంజయ్ గాంధీ విగ్రహం వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ నిర్వహించగా, పట్టణంలోని యాపల్, నార్లాపూర్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బిజెపి ఆద్వర్యంలో పాత బస్టాండ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాంటెంకి దుర్గరాజు, మార్త కుమారస్వామి, కోలేటి శివప్రసాద్, మురుమూరు రమేష్, పందిళ్ళ శ్రీనివాస్, ఎటూరి రమేష్, రాం కిష్టయ్య, పిట్ట రాజమౌళి కార్యకర్తలు పాల్గొన్నారు. బిఎంఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు దొనికెల రమేష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, నాయకులు పాల్గొన్నారు. ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఐఎన్టీయుసి ఆద్వర్యంలో యూనియన్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమ్మయ్య , కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ , ఏఐటియుసి కార్యాలయంలో బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఐటియు కార్యాలయంలో బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి , ప్రజలకు 79వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. . పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యూనియన్ అధ్యక్షుడు మొయ్య రాంబాబు జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని ఫోటో భవన్లో పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ అదనపు ఎస్ఐ లు నూనె శ్రీనివాస్, కే మల్లేష్ లు, ఏఎస్ఐ అబ్దుల్ మజీద్ ఖాన్ లు హాజరై, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణి రాజు, ఉపాధ్యక్షుడు నక్క పవన్, కార్యదర్శి పసుల రవి, కార్యనిర్వహక కార్యదర్శి జూపాక సది, నాయకులు, సభ్యులు అంజి, సిహెచ్ రవి, కే రాము, కామెర గణేష్, ఐమాక్స్ ప్రసాద్, చిరు వెంకటేష్ లు పాల్గొన్నారు.

## దాట్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### దేశభక్తి గీతాలకు విద్యార్థుల చక్కటి నృత్య ప్రదర్శన

### బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



దంతాలపల్లి మండలంలోని దాట్ల ప్రాథమిక పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా గ్రామంలో ప్రభాతభేరి, ర్యాలీ నిర్వహించడం, గ్రామంలోని పలు కూడలిల వద్ద దేశభక్తి గీతాలకు విద్యార్థులు నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. విద్యార్థుల నూతన ప్రదర్శనను తిలకించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినంది అభినందించడం జరిగింది. అటు తర్వాత పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ గావించి, విద్యార్థులకు స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాట్ల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీ కొమ్మవరపు కృష్ణయ్య గారు మాట్లాడుతూ ఈరోజు మనం 79 వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది నాయకులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి యొక్క కృషిని విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు జాతీయ నాయకులు కృషిని కీర్తిస్తూ , వారిని స్ఫూర్తిగా తీసుకొని సద్గుణలతో జీవితంలో తమ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రామిక పాఠశాలకు సిజెంట స్వచ్ఛంద సంస్థ వారు టీవీ బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె పాషా మాట్లాడుతూ విద్యార్థులతో ఈరోజు స్వాతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకుంటు న్నామని, జాతీయ నాయకుల సేవలను కొనియాడారు. అటు తర్వాత విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు చక్కగా భరతమాత వేషధారణ, మరియు ఇతర జాతీయ నాయకుల వేషధారణ తో పాఠశాలకు వచ్చి చక్కని నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చింతల సురేష్, కే రవీందర్, గ్రామ ప్రముఖులు జహంగీర్, బోలెషా, కృష్ణమరాజు, గ్రామ కార్యదర్శి భూలక్ష్మి, తల్లిదండ్రులు ఉమా , అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## స్థిరత్వంతో అడుగు ముందుకు రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలి

### సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఇప్పటివరకు అనేక ఒడిదొడుకులను అధిగమించి, స్థిరత్వంతో అడుగు ముందుకు వేస్తుందని, సింగరేణి ఉద్యోగులు,అధికారులు అందరూ సమిష్టిగా శ్రమించి, రక్షణతో కూడిన ఉత్పత్తిని ఉత్పాదకతను సాధించాలని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. శుక్రవారం 79వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏరియాలోని అన్ని గనులు,విభాగాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అన్ని గనులు,విభాగాలలో సింగరేణి ఉన్నతాధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,వేడుకలు నిర్వహించారు.ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏరియా జిఎం జి దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా గాంధీజీ, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ముందుగా అందరికీ దేశ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులుగా మనం ఎంతో గర్వపడే విధంగా నేడు భారతదేశం ప్రపంచ దేశాల్లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని తెలిపారు. అనంతరం సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమాల గురించి వివరించారు. సింగరేణి యాజమాన్యం సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఉద్యోగుల భార్యాపిల్లలకు, చుట్టుపక్కల గ్రామాల భూ నిర్వాసితుల మహిళలకు, సింగరేణి సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు వృత్తి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఏరియాలోని వివిధ గనుల నుండి ఎంపిక చేసిన ఏరియా ఉత్తమ కార్మికుల దంపతులను ఘనంగా సన్మానించి,బహుమతులు అందజేశారు.ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది,ఏరియా ఉన్నతాధికారులు, అధికారులు,యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కార్మిక కాలనీల సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం కార్మిక కాలనీలో సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శులు రాజేందర్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం రామకృష్ణాపూర్ యూనియన్ కార్యాలయంలో బ్రాంచ్ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర కమిటీలో స్థానిక సమస్యలపై పోరాటం చేయాలనే నిర్ణయం మేరకు అశోక్ నగర్ కాలనీ, ప్రగతి కాలనీ, భగత్ సింగ్ నగర్ పలు కాలనీలను సందర్శించి, కార్మికులు వారి కుటుంబాల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటస్వామి, రాజేందర్ లు మాట్లాడుతూ, కార్మిక కాలనీలో డ్రైనేజీ సరిగా పనిచేయడం లేదని, వర్షంతో వచ్చిన నీళ్లు బయటకు వెళ్లడం లేదని, వీధి దీపాలు సరిగా వెలగడం లేదని ఆరోపించారు. కాలనీలకు విద్యుత్ సరఫరా సరిగా ఉండకపోవడం మూలంగా ఎప్పటికీ సమస్యలు వస్తున్నాయని వాపోయారు. రోడ్ల మీద నీళ్లు నిలచి ఉండడం, చెత్త చెదారం నిలిచిపోవడం జరుగుతుందని, సివిల్ విభాగం వారికి ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దీంతో కాలనీలో అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. కార్మిక కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు స్థానిక మున్సిపాలిటీ అధికారులు, సింగరేణి యాజమాన్యం చొరవ చూపి, ప్రతి కాలనీలో అధికారులు తగు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు మ. అదేవిధంగా ఏరియా జిఎం, సివిల్ అధికారులు స్పందించాలని కోరారు. రామకృష్ణాపూర్ లో బొగ్గు గనులు మూతపడిన తర్వాత క్వార్టర్లు పట్టించుకోవడం లేదనేది, క్వార్టర్ల నిర్వహణ వ్యవస్థ చాలా ఇబ్బందిగా ఉండటం మూలంగా ఆ క్వార్టర్ లలో నివసించే పరిస్థితి కనపడటం లేదని,వెంటనే వాటికి మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, ఆర్గనైజర్ అలవాల సంజీవ్, డి సురేష్ ఎం సురేష్, లింగాల రమేష్, శ్రీధర్,చైతన్య రెడ్డి,వంశీ శ్రీకాంత్, జోరుక వెంకటేష్, బాబు,తాజ్ ఉద్దీన్, సత్యనారాయణ లు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
16-08-2025
3

# ఉత్తమ అధికారిగా ప్రశంసలు అందుకున్న మునవర్ బేగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో

పంద్రాగస్టు సందర్భంగా పలువురు పంచాయతీ రాజ్ విభాగం కు చెందిన వారికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ గారి చేతులు మీదుగా జిల్లా ఉత్తమ అధికారులకు ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన మీర్జా మునవర్ బేగ్ గంగారం ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆకాంక్ష మండల్ గంగారం మండలం ఎన్నిక కాగా ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాం లో భాగంగా సంపూర్ణ అభి యాన్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రభుత్వం ఎంపిడిఓ మీర్జా మునవర్ బేగ్ ను ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పంద్రాగస్టు నాడు ప్రభుత్వ విప్ ద్వారా, జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ టెప్పో చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సంద ర్భంగా చిన్న గూడూరు మండల కేంద్రానికి చెందిన సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల రాంరెడ్డి మునవర్ బేగ్ ను అభినందించారు. ప్రభుత్వ పథకాలను అమలుకు మరింత బాధ్యతగా పని చేసి, మంచి గుర్తింపు పొందాలని కాంక్షించారు.

## సీనియర్ నాయకుడు రావులను సన్మానించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త




మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శుక్రవారం పంద్రాగస్టు సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అనంతరం విశేష కృషి చేసిన పలువురి అధికారులకు ప్రజా సంఘాల నాయకులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిన్న గూడూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు ,రాజకీయంగా విశే షాలు అనుభవం గడిచిన నాయ కులు రావుల రాంరెడ్డిని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఎస్పీ సమక్షంలో సన్మానించి సమాజంలో వారు చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశంసించారు. దేశ స్వతంత్ర అనంతరం జరిగిన పరిణామాలను తమతో చక్కగా వివరించే గల నాయకులు రాంరెడ్డి అని కీర్తించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగినాయి .మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు .అలాగే గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ,మండల కోశాధికారి కొండా దుర్గా శంకర్, జిల్లా కమిటీ సభ్యులు చల్లా వెంకటేశ్వర్లు ,మండల సభ్యులు వేములపల్లి సూర్యనారాయణ ,గుర్రం శ్రీనివాసరావు ,వేములపల్లి హరీష్ ,వెంకట్రావు మురళి శ్రీనివాసు మరియు ఆర్యవైశ్య మహిళా సోదరీమణులు ఈ యొక్క వేడుకల్లో పాల్గొన్నారు.

## తుంగతుర్తి కోర్టులో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

### సివిల్ కోర్టు జడ్జి గౌస్ పాష

తుంగతుర్తి మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, ప్రజలకు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం మాత్మ గాంధీ, పండిట్ జవహర్లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్,సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లాంటి నేతలు ఎంతోమంది తమ ధనాన్ని తమ కాలాన్ని, జ్ఞానాన్ని చివరికి తమ ప్రాణాన్నిచ్చే మనందరికీ స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ఇచ్చారు. వారందరికీ మన జీవితాంతం రుణపడి ఉండాల్సిందే వారి నుండి త్యాగాలను జ్ఞానాన్ని స్వీకరించి మనం దేశంలో బలహీన వర్గాలకు పేదవారికి న్యాయం జరగాలని తెలియజేశారు. అలాగే దేశ స్వాతంత్ర ఉద్యమంలో న్యాయవాదులది కీలక భూమిక పోషించారు. అదే విధంగా తెలంగాణ స్వాతంత్ర పోరాటంలో న్యాయవాదులది కీలకపాత్ర,ఈ దేశంలో ప్రజలను ప్రభుత్వాలను నైతిక విలువలు పాటించే విధంగా చట్టబద్ధమైన పాలన అందించే విధంగా చర్యలు తీసుకుంటా ఉంది అని అన్నారు. పేదవాడికి సత్వర న్యాయం అందించాల్సిన అవసరం ఉందని తెలిజేశారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ జ్ఞాన సుందర్ మాట్లాడుతూ న్యాయవాదులుగా మనమంతా ప్రజలకు సేవనందించడంలో ముందు భాగాన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జడ్జిగారు వచ్చిన తర్వాత కేసులను రాకెట్ స్పీడ్ లో పరిష్కారం చేస్తున్నారని కొనియాడారు. జనరల్ సెక్రెటరీ పర్వీన్ వజీర్ , సీనియర్ న్యాయవాది కుమారస్వామి, చంద్రపాల్ ,సెకరెటరీ రవికుమార్, కోశాధికారి సతీష్ ,న్యాయవాది ప్రతాప్, వజీర్, హరిచరణ్, రాజు, తదితరులు మాట్లాడినారు.



## అమ్మవారికి కిరీటం బహుకరణ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని


మండల పరిధిలోని నాగులవంచలోని శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు కోదండ రామస్వామి ఆలయంలో ఉన్న రాజ్యలక్ష్మి అమ్మవారి కి దేవాలయ కమిటీ సభ్యులు ఎల్లంపల్లి చిన్న అప్పారావు, ప్రమీల దంపతులు సుమారు లక్ష విలువ చేసే వెండి కిరీటాన్ని బహుకరించారు .కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగపతి రావు , గ్రామ పెద్దలు అంబటి వెంకటేశ్వరరావు, అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య ,ముత్తినేని వెంకటేశ్వరరావు,మద్దినేని వెంకటేశ్వరరావు ,తన్నీరు నరసింహారావు, కోలేటి పెద్ద బ్రహ్మం,ఏసు గోపయ్య , పరిటాల శ్రీను పూజారి యోగేంద్ర చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రెవెన్యూ అధికారి గిరిబాబు

### మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ అవార్డు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :

ములుగు జిల్లా వెంకటాపూర్ తహసిల్దారు బాధ గిరిబాబు పంద్రాగస్టు సందర్భాన్ని పురస్కరించుకొని ఉత్తమ అధికారి అవార్డుకి ఎంపికయ్యారు. ఈ అవార్డు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. వెంకటాపూర్ మండల తాసిల్దారుగా విధుల్లో చేరినప్పటి నుండి ఆయన నిబద్ధతతో పని చేస్తున్నాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్య క్రమంలో వెంకటాపురం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ భూభారతి కార్య క్రమాన్ని ఎమ్మార్వో గిరిబాబు తోటి సిబ్బంది సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. అలాగే రామప్ప యూనేస్కో గుర్తింపు పొందిన దేవాలయం వద్ద మిస్ వరల్డ్ మహిళలు రావడం, దాన్ని కూడా సక్సెస్ చేయడంలో తాసిల్దార్ కృషి ఎంతగానో ఉంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ గిరిబాబును ఉత్తమ తహసిల్దార్ అవార్డుకు ఎంపిక చేశారు. జిల్లా మంత్రి సీతక్క చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్సవ%శీ% సందర్భంగా అవార్డు అందజేశారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో రికార్డు అసిస్టెంట్ గా 2001లో విధుల్లో చేరిన గిరిబాబు మొదట నెల్లికుదురు మండల తహసిల్దార్ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఆ తరువాత 2006వ సంవత్సరంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పొందారు. 2017లో డిప్యూటీ తహసిల్దారుగా పదోన్నతి పొంది తొర్రూరు రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహించారు. 2024వ సంవత్సరంలో మండల తాసిల్దారుగా పదోన్నతి పొంది ములుగు జిల్లా తాడువాయి మండల తహసిల్దారుగా నియామకమయ్యారు. అక్కడి నుండి 2025లో వెంకటాపూర్ తహసిల్దారుగా బదిలీ అయి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. పంద్రాగస్టు పురస్కరించుకొని ఉత్తమ తహసిల్దారుగా అవార్డు స్వీకరించిన సందర్భంగా వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజేందర్, సిబ్బంది గిరిబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## టాపర్స్‌కు దాతల నుండి నగదు బహుమతులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నామవరం ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. జాతీయ పతాకావిష్కరణ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగాగత విద్యాసంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన చి. పగడాల సంతోష్ కి 2,000 నగదు బహుమతిని, ద్వితీయ స్థానం సాధించిన చి.ల.సౌ. దర్శ మనస్వినికి 1,000 నగదు బహుమతిని నామవరం గ్రామానికి చెందిన శ్ జానీ పాషా%-% రజియా దంపతులు అందజేశారు. అదనంగా, ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి శ్రీ బొలికొండ రామారావు 1,000 నగదు బహుమతి అందించారు. దాతలు ఈ సందర్భంగా మాట్లాడుతూఈ సంవత్సరం పరీక్షలకు సిద్ధమవుతున్న 13 మంది విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యుత్తమ మార్కులు సాధించి, పాఠశాలకు 100% ఫలితాలు తీసుకురావాలి” అని ఆకాంక్షించారు. ఇక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే సౌకర్యాలతో పాటు ఉచితంగా స్కూల్ బ్యాగులు అందజేసిన రఫీ కి, ప్రైజ్ మనీ అందజేసిన దాతలందరికీ పాఠశాల తరఫున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎగిసిన మువ్వన్నెల జెండా



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ కార్యదర్శి బుద్దే చిరంజీవి ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ విజయరాజు జేండావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుక యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు కంభంవీరభద్రమ్, ఆలస్యంబసవయ్య,రిటైర్డ్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ అంబటి శాంతయ్య,గ్రామ పెద్దలు మునుకుట్ల సుబ్బారావు, ముత్తినేని వెంకటేశ్వర్లు, వంకాయల పాటి సత్యం, కొండాగోపి, ఎల్లంపల్లి సతీష్, ఆపదమిత్ర గొడ్డుగొర్లవెంకటేశ్వర్లు, ఆశాలు పెద్ద కవిత,చిన్న కవిత, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయిన కొండలు, కంభం పద్మ, కందిమళ్ళ బుచ్చి బాబు, భహాటం ఫణిరాజు,తురకవెంకటేశ్వర్లు,షేక్ బాషా సాహెబ్, మందారాజ్కుమార్, పడిశాల గోపి, పడిశాల యశోద, ఓర్సుపుష్ప తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 10లక్షల చెక్కును పంపిణీ చేసిన డిప్యూటి సీఎం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో గత నెల క్రితం ఓకే కుటుంబానికి చెందిన కాసిమాల నాగగోపి, నంద కిషోర్ ఇద్దరు అన్నదమ్ములు మున్నేరు పడి చనిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం స్పంది చి ఆ కుటుంబానికి అండగా ఉండాలని 10 లక్షల చెక్కును ఖమ్మం పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ,జిల్లా కలెక్టర్ అనుదిప్ చేతుల మీదగా కాసిమాల వెంకట్ ,సుభద్రకు చెక్కు ను అందజేయడం జరిగింది. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి,వైరా ఎమ్మెల్యే రాందస్ నాయక్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఏకలవ్య, మడిపల్లి భాస్కరరావు, కన్నబోయిన సీతారామయ్య , గుండ్ల రాంబాబు, అవ్వల నాగేశ్వరరావు, పాషా పర్చగాని వెంకటరాములు ,మరిదు రామకృష్ణ ,పర్చగని తిరుపతి (డీలర్), పర్చగని సతీష్, మోచర్ల చంద్రశేఖర్, నిమ్మ తోట ముత్తయ్య పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
16-08-2025
4

# తుంగతుర్తిలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు నేడుతో మన దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియపరిచిన అధికారులు,మనం స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామంటే దానికి వెనకాల ఎంతో మంది మహనీయుల ప్రాణ త్యాగాలు పోరాటాలు ఉన్నాయి కావున వారు మన దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి చేసిన పోరాటం యొక్క ఉద్దేశాలను వారి ఆశయాలను గుర్తు చేసుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అదేవిధంగా అప్పుడే వారి త్యాగానికి ఫలితం ఉంటుందని మహాత్మా గాంధీ చెప్పినట్లుగా ఎప్పుడైతే మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా తిరుగుతారో అప్పుడే మన దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని అన్నారు వారి ఆశయ సాధనలో మన ప్రజా ప్రభుత్వం ఏర్పాట నుంచి మహిళల కోసం వారి రక్షణ కోసం వారిని ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను నెలకొల్పుతూ మహిళలను అధిక శాతం భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న అధికారులు వడ్డీ లేని రుణాలు మహిళలకు కల్పిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలకు నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు అదేవిధంగా ఈరోజు పట్టణంలో తుంగతుర్తి సబ్ కోర్టు ఆవరణలో జడ్జి షేక్ పాషా, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దయానంద్,పోలీస్ స్టేషన్లో సీఐ నరసింహారావు. ఎస్సై క్రాంతి కుమార్. వ్యవసాయం మార్కెట్ లో చైర్మన్ గిరిధర్ రెడ్డి, తుంగతుర్తి ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నిర్మల్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో శేషు శర్మ. అగ్రికల్చర్ ఆఫీసులో ఏడి., ఏ డి ఏ బాలకృష్ణ. వెలుగు ఆఫీసులో ఏపిఎం అశోక్ కుమార్. ఏపీవో ఆఫీసులో కృష్ణయ్య, వెంకన్న, ఎంఈఓ ఆఫీసులో బోయిని లింగయ్య. గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఈగ నాగన్న లైన్స్ క్లబ్ తరఫున తల్లాడ కేదారి. రైతు సేవా సహకార సంఘం లో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల హెచ్ఎం. ఐసిడిఎస్ కార్యాలయంలో శ్రీజ. ఇంజనీరింగ్ కార్యాలయంలో అధికారులు జెండా ఆవిష్కరించారు..

## రైతు వేదికలలో మువ్వన్నెల జెండా



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలోని అన్ని రైతు వేదికలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నాగులంచ రైతు వేదిలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి కళ్యాణి జాతీయ జెండాను ఎగరవేశారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, సిపిఎం మండల నాయకులు మునుకుంట్ల సుబ్బారావు ,మండల బిజెపి అధ్యక్షులు కొండ గోపి,కోలేటి పెద్దబ్రహ్మం,రామారావు, రాములు పాల్గొన్నారు.

## మండల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో చుంచు శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగుల మేర జాతీయ జెండాను ఎగరవేసినారు .కార్యక్రమాల్లో తాసిల్దార్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సోయం రఘు, తాసిల్దార్ సిబ్బంది ,గిరధావర్లు ఏకలవ్య ,జగదీష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండకల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల ఘన సత్కారం

- పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా ర్యాంక్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు
- గ్రామ పాఠశాలకి మంచి పేరు తెచ్చిన విద్యార్థులు
- 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో విద్యా విజయాల వేడుక

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్పల్లి:




శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా, దేశభక్తి జెండాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండకల్ జిల్లా ఉన్నత పాఠశాల గుత్తి రామలక్ష్మన్ బ్యాచ్ 1993-94 సంవత్సర పూర్వ విద్యార్థులు, ఇటీవల నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో గ్రామ విద్యార్థులు సాధించిన విశేష ఫలితాలను గుర్తించి సత్కరించారు. మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.10,000, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.5,000 నగదు బహుమతులు అందజేశారు. అంతేకాక, ఉత్తీర్ణులైన విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, "గ్రామ పాఠశాలకి మంచి పేరు తీసుకురావడంలో మీరంతా కృషి చేయాలి. ఉన్నత స్థాయిలో నిలవాలంటే కష్టపడి చదవాలి" అని ప్రోత్సహించారు. గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## యధాతధంగా నాగులవంచ రైల్వే స్టేషన్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ రైల్వే స్టేషన్ ను ఆదాయం లేని రైల్వే స్టేషన్ గా ఉన్నత అధికారులు గుర్తించి స్టేషను రద్దు చేసిన విషయాన్ని తెలుసుకున్న ఏడు గ్రామాల ప్రజలు ఆందోళన నిర్వహించడం మరియు మీడియా ద్వారా స్టేషన్ యొక్క అవశ్యకతను ఉన్నతాధికారులకు తెలియజేయడంతో తీసుకుని వచ్చిన జీవోను రద్దు చేసినారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**



టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :

ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీతక్క 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మొదట త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి అనంతరం జాతీయ నాయకులకు నివాళులర్పించారు. ములుగు మంత్రి క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ భవన్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి :

ములుగు జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ భవన్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీ చైర్మన్ టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ నాయకులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి, మసరగాని వినయ్ కుమార్, పోరిక పోమ నాయక్, రాసమల్ల సురేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, కవ్వంపల్లి బాబు, పోరిక విజయ్ రామ్ నాయక్ గొర్రె సమ్మయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, గరిగె రఘు, సానికొమ్ము ఆదిరెడ్డి రామ సహాయం శ్రీనివాసరెడ్డి, గండి కుమార్, అనుమల సురేష్, కోళ్ల వెంకన్న,వేల్పుల సత్యం, సూరం రమేష్, గడ్డమీద భాస్కర్, బైకాని సాగర్, వాంకుడోత్ రాందాస్, ఎండి అంకుస్, గజ్జి నగేష్, దూడబోయిన శ్రీనివాస్, లియాకత్ అలీ, ఎండి ఖాసిం, మెరుగు సంతోష్, నాజర్ ఖాన్, నునావత్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురంలో 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం జగన్నాధపురంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆఫీస్ రైతు వేదిక పాఠశాల లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహానుభావులు త్యాగాలను సమర్పించుకుంటూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమానికి మండల నాయకులు ,గ్రామ నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రైతు వేదిక అధికారులు, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచలో దేవాలయం దగ్గర ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను జాతీయ జెండాను ఎగరవేసినారు. గ్రామస్తులు బాసకోటయ్య ,కాముని కోటయ్య, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,ఆలస్యం బసవయ్య, మునుకుంట్ల సుబ్బారావు, సామినేని బాబురావు, ముత్తినేని వెంకటేశ్వర్లు,కొండ గోపి, కోలేటి పెద్దబ్రహ్మం,అంబటి పిచ్చారావు, గండు శేషాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన నెల్లూరు సత్యనారాయణ మనవరాలు పెళ్లి సందర్భంగా పలువురు ఆశీర్వచనాలు అందజేసినారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,టిఆర్ఎస్ నాయకులు అంబటి వెంకటి, నెల్లూరు రమేష్ ,సామినేని బాబురావు, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, సిపిఎం నాయకులు అంబటి లచ్చయ్య, ఆలస్యం శ్రీనివాసరావు ,కొమ్మినేని వెంకటేశ్వరరావు, శంకర్, నెల్లూరు రమేష్,ఎల్లంపల్లి సీతారామయ్య ,అయినాల నాగేశ్వరరావు, నన్నక నాగేశ్వంరావు, మండేపూడి మదన్ తదితరులున్నారు.

## జాతీయ జెండాకు అవమానం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాక్షాత్తు ఓ తాహసిల్దార్ చేతిలోనే జెండా అవమానానికి గురైంది. ఈ ఘటన బాన్సువాడ నియోజకవర్గం, నసురుల్లాబాద్మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగింది. 79వ జాతీయ జెండా పండగ సందర్భంగా రెవిన్యూ కార్యాలయం వద్ద తాహసిల్దార్ సువర్ణ జాతీయ పథకాన్ని పై వరకు తీసుకెళ్లి మళ్లీ కిందికి దించి అనంతరం మళ్లీ జాతీయ జెండాను ఎగురవేసే క్రమంలో జెండా పూర్తి పైకి వెళ్లకుండానే మధ్యలోనే జెండానుఎగరవేశారు. ఈ దృశ్యాన్ని చిత్రీకరిస్తున్న జర్నలిస్టులను స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మీరు ఫోటోలు తీయరాదని అడ్డుకోవడం మరో కొసమెరుపు.

## 'సదా అఖండ్ రహే మేరా భారత్' దేశభక్తిని చాటిచెప్పే నూతన గీతం ఆవిష్కరణ..

**ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

దేశ ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో 'సదా అఖండ్ రహే మేరా భారత్' అనే శక్తివంతమైన దేశభక్తి గీతం ఆవిష్కరించబడింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గీతాన్ని విడుదల చేశారు. ఈ గీతాన్ని డాక్టర్ నాగార్జున ఎన్.వి.వి, డాక్టర్ తుంపాల వెంకటేశ్వర రావు సంయుక్తంగా రచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున, ఉపాధ్యక్షుడు డాక్టర్ టి.వి.రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షుడు పి. సుదర్శన్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ, "ఐక్యత, త్యాగం, జాతీయ స్ఫూర్తి" వంటి ఆదర్శాలను చాటిచెప్పే ఈ గీతాన్ని రచించినందుకు రచయితలను ప్రశంసించారు. ఈ గీతం దేశ స్ఫూర్తికి నివాళి అని, యువతలో దేశభక్తిని పెంపొందించడానికి ఇది ఒక మంచి ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. ప్రభావవంతమైన సాహిత్యం, స్ఫూర్తిదాయకమైన సంగీతంతో కూడిన ఈ గీతం యువతతో సహా అందరినీ ఆకట్టుకుని మాతృభూమిపై ప్రేమను పెంచుతుందని నిర్వాహకులు తెలిపారు. 'సదా అఖండ్ రహే మేరా భారత్' గీతం ఇప్పుడు అన్ని ప్రధాన మ్యూజిక్, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది. దేశ ప్రజలందరూ ఈ గీతాన్ని విని, ఐక్యత సందేశాన్ని అందరికీ పంచాలని కోరారు..



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 16-08-2025


# ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం

## ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





ఎందరో మహానుభావుల కృషి, పోరాటం, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా 1947వ సంవత్సరంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకోవడం తోపాటు స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక రాజ్యం, శాంతి, అహింసల ప్రాతిపదికపై లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల భవన సముదాయంలో గురువారం 79వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, కనీస వేతన సలహా మండల చైర్మన్ జనక్ ప్రసాద్ లు హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, ముందుగా దేశ వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ జిల్లాలో నిర్వహిస్తున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లాలోని ప్రజాప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, పుర ప్రముఖులకు, అధికారులకు, ఉద్యోగులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పిస్తున్నామన్నారు. సుధీర్ఘ పోరాటాలతో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు, అభిప్రాయాలకు దక్కిన అపురూప కానుక మంచిర్యాల ప్రత్యేక జిల్లా ఏర్పాటుతో, ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందించేందుకు పరిపాలన సౌలభ్యం కొరకు ప్రభుత్వ అధికారులు నిరంతరం జిల్లాలో పర్యటిస్తూ, ప్రభుత్వ పథకాలను పర్యవేక్షిస్తూ, అభివృద్ధిలో జిల్లాను ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలనే లక్ష్యంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యచరణలో భాగంగా 6 గ్యారంటీలలోని మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణంలో మహిళలు లబ్ది పొందారని, ఈ పథకంతో నిత్యం ప్రయాణించే మహిళలకు సగటున నెలకు 4 వేల రూపాయల నుండి 5 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. అర్హులైన లబ్దిదారులకు 500 రూపాయలకే రాయితీ సిలిండర్ అందించడం జరుగుతున్నదని, మహిళలకు నెలకు 2500 రూపాయలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 1672 ప్యాకేజీల సేవలతో నిరుపేద కుటుంబాలకు సంవత్సరానికి 10 లక్షల రూపాయల వరకు ఆర్థిక రక్షణ అందించడం జరుగుతుందని వివరించారు. నగదు రహిత చికిత్స, రోగికి ఉచిత ఆహారం, రవాణా చార్జీలు చెల్లించడంతో పాటు 126 రకాల చికిత్సలకు ఒక సంవత్సర కాలం ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద అర్హత గల లబ్దిదారుల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ జరుగుతుందన్నారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుదీకరణ, మరమ్మత్తులు చేపట్టి, సకల సౌకర్యాల నడుమ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద అర్హత గల వారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు. మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించే విధంగా రూపొందించిన మహిళా శక్తి పథకంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ తయారీకి అవకాశం ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా మైక్రో ఎంటర్ప్రైజెస్, మీ-సేవ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, క్యాంటీన్లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాలు, పాడి పశువులు, చేపలు, కోళ్ళ పెంపకం, మిల్క్ పార్లర ఇతరత్రా యూనిట్ల మంజూరు కొరకు అందిన దరఖాస్తులను పరిశీలించి, అర్హత గల యూనిట్ల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడం కోసం జిల్లా అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తున్నదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలో రైతులను రైతుభీమా ప్రయోజనం క్రింద చేర్చడం జరిగిందని, రైతు రుణమాఫీ పథకం కింద రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అనంతరం వివిధ శకటాల ప్రదర్శన నిర్వహించారు, పాఠశాలలోని పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని పెంపొందించే జాతీయ గీతాలాపనలు, వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాళు ప్రత్యేకంగా నిలిచాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డికి అరుదైన గౌరవం..

## జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ ప్రదానం

## అవార్డు రావడంఆనందం గా ఉంది తనపై

## మరింత బాధ్యత పెరిగింది..ఏసీపీ నరేష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ డివిజన్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయిలో భారతప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికయ్యారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడం, శాంతిభద్రత పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించినందుకు భారత ప్రభుత్వం ఆయనను ఇండియన్ పోలీస్ మెడల్కు ఎంపికచేసింది. అయన గోల్కొండ కోటలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. నరేష్ రెడ్డి 1991 బ్యాచ్ కి చెందినవారు. ఖమ్మం జిల్లా లోని కూనిజర్ల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా మొదటి పోస్టింగ్ నిర్వహించారు. అనంతరం ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంతాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. 2017 లో పదోన్నతిపై డీఎస్పీగా విధులు నిర్వహించారు. 1999 లో సేవ పతకం, 2013 లో ఉత్తమ సేవా పతకంతో పాటు 2020 లో మహోనత సేవ పతకాన్ని అందుకున్నారు. మే 2025లో ఏసీపీగా పదోన్నతిపై సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ కు వచ్చారు. బాలానగర్ ఏసీపీగా భాధ్యతలు చేపట్టిన నాటినుంచి శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడంతో తనకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఉన్నతా అధికారుల ఆదేశాలు, సూచనలతో శాంతిభద్రతలను కాపాడేందుకు నిరంతరం పని చేస్తామన్నారు. అవార్డు రావడంపై బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏడీసీపీ సత్యనారాయణ, డివిజన్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఏసీపీకి అభినందనలు తెలిపారు..

# బాలానగర్ పోలీస్ స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

## ప్రతి పోలీస్ అధికారి దేశాన్ని, చట్టాన్ని, గౌరవిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి : సీఐ నర్సింహా రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బాలానగర్ పోలీస్ స్టేషన్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా, సీఐ నర్సింహా రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులకు, త్యాగమూర్తులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా, సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, "మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. వారి త్యాగఫలం వల్లే నేడు మనం ఈ సంబరాలను జరుపుకుంటున్నామని ప్రపంచంలోనే మన దేశం అన్ని విధాలుగా ఉన్నతమైనది అని నిరూపించే దిశగా మనం అడుగులు వేయాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి దేశాన్ని, చట్టాన్ని, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి" అని పిలుపునిచ్చారు. దేశ ద్రోహులకు, అరాచక శక్తులకు, తప్పుడు పనులు చేసే వారికి పోలీసులు సింహ స్వప్నంలా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. ప్రజలందరూ ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలని కోరుతూ, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

# స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో జాతీయ సమైక్యతను చాటాలి..

## దీనబంధు కాలనీ సొసైటీ అధ్యక్షులు మహేందర్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో జాతీయ సమైక్యతను చాటాలని దీనబంధు కాలనీ సొసైటీ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాలనీవాసులతో కలసి మహేందర్ నాయక్ శుక్రవారం సొసైటీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల పోరాటం, త్యాగాల ఫలితంగా బ్రిటిష్ వలస పాలకుల బానిస సంకెళ్ళ నుంచి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించిందన్నారు. ప్రతి భారతీయుడు గుండెల నిండా దేశభక్తిని నింపుకుని జాతీయ సమైక్యతను పరిరక్షించుకునేందుకు పాటుపడాలని సూచించారు. పౌరుల్లో జాతీయ భావం మరింత పెంపొందించుకోవాలని సూచించారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికీ ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి ఆవుల రాజు, వార్డ్ మెంబర్ ఎల్లం నాయుడు, మోహన్ రావు, సుహాస్, రాంబాబు, బసవరాజు, గణేష్, లింగరాజు, సదానంద్, శ్రీనివాస్, సుదర్శన్, వెంకటేష్, భాస్కర్ రావు, రాజమ్మ పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు పోలురాజు



టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :

టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీఎన్జీవోస్ భవనం వద్ద పోలురాజు జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ పోలు రాజు మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితమే స్వాతంత్రం వచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ వేడుకలలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, ఉపాధ్యక్షులు శ్రీ.టి ప్రదీప్, కోర్ర శంకర్, మీర్జా, చంద్రశేఖర్, రాంగోపాల్, శ్రీధర్ రావు, శ్రీమతి జేసింత, అభిలాష్, రాజేష్, శ్రీకాంత్, శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం

## శ్రీనగర్ పాఠశాల లోఘనంగ 79వ స్వాతంత్ర్యయ దినోత్సవ వేడుకలు

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుల్లికొండ శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :

ఎందరో త్యాగదన్న ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని శ్రీనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లికొండ శ్రీనివాస్ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం అని పురస్కరించుకుని విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు అఖిల్ పాషా, స్పెషల్ ఆఫీసర్. వంశీ, ఏయి పంచాయతీ కార్యదర్శి తిరుపతి, మాజీ సర్పంచ్ లు రమల్, శంకర్ నాయక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు, మాన్సింగ్ టిఆర్ఎస్ అధ్యక్షులు, రవీందర్, నెమల్లపురి. శ్రీనివాస్, కామ. రమేష్, ఇమ్మడి.సమ్మయ్య, తొత్తూరి రాజు, ఆకుల.మల్లేష్.బానోతు.సర్దార్,శ్రీను, అంగన్వాడీ టీచర్. బతోజు ఉమా, సి ఓ ఆరేళ్ళు ఉమా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగురవేసిన టిఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :

జేడీ మల్లంపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

# త్రివర్ణ పతాకం ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్

- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- రైతాంగం అభివృద్ధికి కృషి చేస్తున్న రేవంత్ సర్కార్
- ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి



టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :

79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ములుగు వ్యవసాయం మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి శుక్రవారం త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల ఫోటోలకు నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతాంగానికి ఆర్థిక చేయూతను అందించి ఆదుకుంటుందని ఆమె తెలిపారు. ములుగు జిల్లాలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చేయడం సారంగపాణి, మార్కెట్ సెక్రెటరీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
16-08-2025
6

# విద్యార్థి దశనుంచే దేశభక్తి, మహనీయుల స్ఫూర్తిని నింపాలి

## స్వాతంత్ర భారత్ నుంచి సమృద్ధి భారత్ గా అభివృద్ధి

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యార్థి దశనుంచే పిల్లల్లో దేశభక్తి, మహనీయుల స్ఫూర్తిని నింపాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటున్నాం అన్నారు.గుండె నిండా దేశభక్తి కలిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ లాంటి యువత దేశానికి కావాలన్నారు. విద్యార్థి దశనుంచే పిల్లల్లో దేశభక్తి, మహనీయుల స్ఫూర్తిని నింపాలన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తు కేంద్ర ప్రభుత్వ పథకాలను అట్టడుగు స్థాయి ప్రజలకు చేరవేస్తూ కూడు, గూడు, గుడ్డ అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భారత దేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించడంతో పాటు రక్షణ వ్యవస్థను కూడా పటిష్టం చేసిన ఘనత కేంద్రప్రభుత్వానిదన్నారు. 370 ఆర్టికల్ రద్దు చేసి కాశ్మీర్ ను పర్యాటక రంగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తు ఒకే దేశంలో రెండు రాజ్యాంగలు చెల్లవని ఒక దేశంలో ఒకటే రాజ్యాంగం ఉండాలని అమలులో తెచ్చిన ఘనత మోదీ ది అన్నారు. పహాల్ గామ్ ఘటనతో ప్రతి భారతీయునిలో మరిగిన రక్తనికి ఆపరేషన్ సిందూర్ ఘన విజయం గర్వకారణం అన్నారు. ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని అంతం చేయడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు, ఉగ్రవాదాదేశాలు భారత్ లో అడుగుపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ ఒక హెచ్చరికగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# కామారెడ్డి జిల్లా కలెక్టర్ చేత ఉత్తమ అవార్డు అందుకున్న లక్ష్మణ్ సార్...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



79వ స్వతంత్ర దినోత్సవ సంబరాల సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ స్పెషల్ అకౌంటెంట్‌గా విధులు నిర్వహించిఉత్తమ సేవలు అందించినందుకు కలెక్టర్ అశ్విన్ సంగ్ వాన్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం చాలా సంతోషమని శుభాకాంక్షలు తెలిపిన అల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైషయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, అంబేద్కర్ సంగం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే సాయిలు, బోర్లం మాలమహానాడు అధ్యక్షులు డాక్టర్ బేగరి సాయిలు, అంబేద్కర్ సంఘ నాయకులు పోతురాజు సాయిలు, తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదగౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేగాం యాదా గౌడ్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయులు త్యాగఫలంగా మనం ఈ జెండా కార్యక్రమం జరుపుకుంటున్నామని అన్నారు. సుభాష్ నగర్ పార్టీ కార్యాలయ స్థలం వద్ద సైతం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, రెంజర్ల సురేష్, అంబిక సత్యనారాయణ, కోయెడి నర్సింలు, బొబ్బ నరసింహ రావు, శంకర్ ముదిరాజ్, ఎల్లంకీ పురుషోత్తం, నారాగౌడ్, అశోక్, స్వామి, మల్లారెడ్డి, ఇప్పలపల్లి విష్ణు, గంగోనే రాజేశ్వర్, సర్ఫరాజ్, నాగేశ్వర రావు, హరీష్, ప్రభాకర్, రవి, నరసయ్య, రాములు, రషీదా, లక్ష్మి యాదవ్, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.




# అన్నారంలో అంగన్వాడీలో తలకిందులుగా ఎగిరిన జాతీయ జెండా....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం కేంద్రంలో అన్నారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం టిచర్ పుష్ప జాతీయ జండను తలకీందులుగా ఎగరవేయడం జరిగింది. 79 వ స్వాతంత్ర దినోత్సవం నాడు జాతీయ పథకానికి అవమానం జరగడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సమగ్ర స్థాయిలో విచారణ జరిపి బాధ్యులను గుర్తించి శాఖ పరిమళ చర్యలు తీసుకోవాలని పలువురు జాతీయవాదులు కోరుతున్నారు.

# జిల్లా సహకార కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు

## త్యాగధనుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్యం

## ములుగు డిసిఓ సర్దార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :



ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా సహకార సంఘం కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ములుగు డిసిఓ సర్దార్ సింగ్ త్రివర్ణ పతాకం ఎగురవేసి జాతీయ నాయకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలు నాటి త్యాగధనుల పోరాట ఫలితమేనన్నారు. స్వేచ్ఛ పూరిత వాతావరణం లో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# బాన్సువాడలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ పరిధిలోని అన్ని మండల కేంద్రాలలో, గ్రామాలలో, వీధి, వాడ, ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలలో, సంస్థలలో, మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. 79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ జాతీయ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కుల, మతాలకు, లింగ, వర్ణ ,భేదాలకు అతీతంగా, చిన్న, పెద్ద, ఆడ, మగ, అందరు ఉత్సాహంగా జాతీయ పండుగ వేడుకల్లో భాగస్వాములయ్యారు. బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, కోర్టు ఆవరణలో మెజిస్ట్రేట్, తాసిల్దార్ ఆవరణలో తాసిల్దార్, మార్కెట్ కమిటీ ఆవరణలో చైర్మన్ మంత్రి అంజవ్వ- గణేష్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీహరి రాజు, సిఐ కార్యాలయంలో సిఐ అశోక్, జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా పార్టీల రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, వారి వారి కార్యాలయాల వద్ద సంబంధిత ప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 79 స్వతంత్ర వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.



# సుద్దపల్లి మోహనరావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడు సుద్దపల్లి మోహనరావు, దీనబంధు కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల రాజు ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాలనీవాసులు, పార్టీ నాయకులతో కలిసి సుద్దపల్లి మోహన్ రావు జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ, ఎంతో మంది సమరయోధుల త్యాగాల వల్లే ఆంగ్లేయుల కబంధ హస్తాల నుంచి భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర ఫలాలు దేశంలోని నలుమూలల ప్రతి పౌరుడికి అందాలన్నారు. బ్రిటిష్ వలస పాలకులను గడగడలాడించి వారిని దేశం నుంచి తరిమేసిన త్యాగదనుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. స్వాతంత్ర సమరయోధుల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా జాతీయ సమైక్యతను కాపాడుకునేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా సుద్దపల్లి మోహన్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు

## పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి, పిసిసి కో ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

79వ స్వాతంత్రం దినోత్సవ సంబురాలలో భాగంగా కెపిహెచ్‌బి టెంపుల్ బస్టాండ్ వద్ద కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జెండా వందన కార్యక్రమం లో గాలి బాలాజీ, టి పి సి సి కార్యదర్శి, పి సి సి కో ఆప్షన్ సభ్యులు. 114డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్,అందె శ్రీరామ్మూర్తి, కూకట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ఫణింద్ర, రామారావు, అరవిందరెడ్డి,గంధం రాజు, పి అర్ నాయుడు, అప్పారావు, నితీష్ గౌడ్, కొండారెడ్డి, భార్గవ్, సురేష్ తదితరులు పాల్గున్నారు..

# నూతన జ్యువెలర్స్ గోల్డ్ సిల్వర్ మార్కెట్‌ను ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం. సూర్య ప్రకాష్ జ్యూవెల్లర్స్ గోల్డ్ , సిల్వర్ మర్చంట్ , వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల ఎం. సూర్య ప్రకాష్ జ్యూవెల్లర్స్ గోల్డ్ , సిల్వర్ మర్చంట్ వర్క్ షాప్ ను తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు, ఎన్ డి సి సి బి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి తో కలిసి ప్రారంబించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా ఎం. సూర్య ప్రకాష్ జ్యూవెల్లర్స్ గోల్డ్ , సిల్వర్ మర్చంట్ యజమాని సూర్య ప్రకాష్ కి వారి కుమారులు శ్రీకాంత్, అరుణ్, శశికాంత్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారికి ఉత్తమ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి హైమిమాకు శుక్రవారం ఉత్తమ అవార్డు అందజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డిలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ చైర్మన్ కోదండ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సగ్వాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోగులకు మరిన్ని వైద్య సేవలు అందించాలని సూచించారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలులో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కె. పి.హెచ్ బి డివిజన్ రోడ్ నెంబర్ వన్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహము దగ్గర జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష్ బాబు రావు, ప్రభాకర్ గౌడ్, సాయిబాబా చౌదరి, వెంకటేష్, పవన్, గోపి, భవాని, లక్ష్మి రాజు, కన్నలత, తదితరులు పాల్గొన్నారు..



# అశోక స్థూపాన్ని ఆవిష్కరించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి.అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు,విద్యార్థులు,ప్రజలతో కలిసి బాన్సువాడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అశోక స్థూపాన్ని ఆవిష్కరించిన పోచారం. ఉదయం బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన పోచారం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి డి.ఎస్.పి విట్టల్ రెడ్డి తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు,ప్రజలు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
16-08-2025
7

# భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు

## జాతీయ జెండా ఎగురవేసిన పార్టీ అధ్యక్షుడు జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో గల భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. జెండాను ఎగరవేసిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్నప్పటికీ రాష్ట్రం పేదరికంలో మగ్గుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనలో ప్రత్యేక దృష్టి సారించడం లేదన్నారు. బ్రిటిష్ పాలన పోయి దశాబ్దాలు కావస్తున్న ఇంకా పేదరిక నిర్మూలన జరగకపోవడం బాధాకరమన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఇంతకు ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విట్టల్ రావు, ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్, ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి, తెలంగాణ శంకర్, చింత మహేష్, ఏను గందుల మురళి, గడ్డం సుమనా రెడ్డి, విశాలిని రెడ్డి, చింతకాయల రాజు, ఫహీం ఖురేషి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి అండదండలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



పూర్వ విద్యార్థి ఎడమకంటి కృష్ణారెడ్డి తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తాను చదువుకున్న ఏఆర్‌పి క్యాంప్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి అండగా నిలిచారు.ప్రస్తుతం అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కృష్ణారెడ్డి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తన వంతు సహాయం అందిస్తున్నారు.గత సంవత్సరం, విద్యార్థులలో గణిత సామర్థ్యాలను పెంచాలనే లక్ష్యంతో సుమారు లక్ష రూపాయల విలువైన గణిత ల్యాబ్‌ను ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం చేశారు.ఈ సంవత్సరం కూడా, విద్యార్థుల ఆరోగ్యం కోసం 45వేల రూపాయలతో ఒక మినీ ఆర్ఓ ప్లాంట్‌ను పాఠశాలకు అందజేశారు. కృష్ణారెడ్డి తల్లిదండ్రులు ఈ మినీ ఆర్ఓ. ప్లాంట్‌ను ప్రారంభించారు. అంతేకా కుండా, పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 20వేల రూపాయల విలువైన ప్రింటర్‌ను కూడా అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కృష్ణారెడ్డికి, ఆయన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.కృష్ణారెడ్డి తల్లిదండ్రులను పాఠశాల తరపున సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామ పెద్దలు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని పాఠశాల సిబ్బంది ఆకాంక్షించారు.

# పట్టణ శ్రీ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ధన్పాల్ శ్రీనివాస్ గుప్త ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ పట్టణ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో సమాజసేవ కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇదే స్ఫూర్తితో మహిళలంతా ఐకమత్యంతో సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ఆ శ్రీకృష్ణుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని ఆయన భగవంతుని కోరుకున్నారు. సమాజ సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్ష కార్యదర్శులు శీతల్, భాగ్యలక్ష్మి, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడు పాల్తి రవి, నగరేశ్వరాలయ కమిటీ అధ్యక్షుడు వివేకానంద్, గ్రాడ్యుయేట్ అధ్యక్షుడు కే. నవీన్, శ్రీ నూతన వైశ్య పాఠశాల కమిటీ అధ్యక్షుడు శివప్రసాద్, భూమారెడ్డి, సభ్యులు శ్రావణి, దివ్య ములుగు, జోష్నా, రమ, జ్యోతి, ఉమారాణి, మాధురి, వర్ష, సుష్మ, పద్మ, కీర్తి, సౌమ్య, లక్ష్మి, రజిత, దివ్యశ్రీ, శైలజ, వసంత, శిరీష, సవిత తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లిలో మహిళ అదృశ్యం.. కేసు నమోదు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని వడ్డెపల్లి గ్రామానికి చెందిన 35 ఏళ్ల వివాహిత కేతావత్ కవిత అదృశ్యమయ్యారు.ఈ నెల 11న ఇంటి నుంచి బయటకు వెళ్లిన కవిత ఇంటికి తిరిగి రాలేదు.దీంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతూ... కవిత కోసం ఆమె భర్త సుఖ్ లాక్ బంధువుల ఇళ్లలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. అయినప్పటికీ ఆమె జాడ లభించకపోవడంతో శుక్రవారం ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్సై ముత్యాల రమ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కవిత ఆచూకీ తెలిసినవారు ఎడపల్లి పోలీసులను సంప్రదించాలని కోరారు.

# "శ్రీ ఆర్యవైశ్య మహిళ మండలి ఆధ్వర్యంలో"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



శ్రీ ఆర్యవైశ్య మహిళా మండలి పట్టణ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి అధ్యక్షురాలు పైతర శీతల్ గుప్తా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సమాజం అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. సమాజానికి దేశభక్తి భావాలను ఇనుమడింపజేసే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ కొక్కొండ భాగ్యలక్ష్మి, సభ్యులు శ్రావణి, దివ్య ములుగు, జోష్నా, రమ, జ్యోతి, ఉమారాణి, మాధురి, వర్ష, సుష్మ, పద్మ, కీర్తి, సౌమ్య, లక్ష్మి, రజిత, దివ్యశ్రీ, శైలజ, వసంత, శిరీష, సవిత తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్ మాజీద్‌కు కమాండేషన్ సర్టిఫికెట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా పౌర సంబంధాల శాఖ (ఐఅండ్‌పిఆర్) లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న మొహమ్మద్ అబ్దుల్ మాజీద్ కమాండేషన్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆయన సేవలను గుర్తించి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ ఎస్. నిరంజన్ చేతుల మీదుగా ఈ సర్టిఫికెట్ ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లంలో 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బోర్లం గ్రామపంచాయతీకార్యాలయంలో జరిగినజాతీయజెండాఆవిష్కరణ వేడుకల కార్యక్రమంలో జాతీయ పతాకావిష్కరణ చేసిన గ్రామ స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులు పోరాటాలు వారి త్యాగాలుచేసి సాధించుకున్న స్వతంత్రం వారి ఆశయాలను కొనసాగించి భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సాయికుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ నరసింహులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ గౌడ్, మండల పార్టీ నాయకులు సయ్యద్ జలీల్, మన్నే చిన్న సాయిలు, గ్రామ నాయకులు సయ్యద్ సులేమాన్, మన్నె నాగభూషణం, కమ్మరి నర్సింలు, ఎర్రోళ్ల బాలు,గ్రామ యువ నాయకులు జగ్గా ఆనంద్ కుమార్, గుజ్జరి దిలీప్, డి .రాజ్ కుమార్, సయ్యద్ మంజూర్, తదితరులు, పాల్గొన్నారు.

# ఎన్డీసీసీబీ పాలకవర్గం పదవీకాలం పెంపు పట్ల హర్షం ...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలు , జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పాలకవర్గాల పదవీకాల పరిమితిని మరొకసారి 6 నెలలు పొడిగించిన సందర్భంగా, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , వ్యవసాయ ,సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క , రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి పాలాభిషేకం చేసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ దామరంచ సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి. జాకోర సొసైటీ చైర్మన్ బర్ధవల్ దశరథ్. ఈ కార్యక్రమంలో పాలకవర్గం ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడ మండల పద్మశాలి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ భక్త మార్కండేయ మందిరంలో బాన్సువాడ మండలంలోని అన్ని గ్రామాల పద్మశాలి కుల పెద్దల సమక్షంలో జిల్లా అధ్యక్షులు శ్రీ సిరిగదే లక్ష్మీనరసింలు ఆదేశానుసారం, శ్రీ డాక్టర్ జంగం గంగాధర్ అధ్యక్షతన మండల పద్మశాలి కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా శ్రీ డాక్టర్ అచ్చుగట్ల జీవన్ , ప్రధాన కార్యదర్శిగా గూడ శ్రీనివాస్, కోశాధికారిగా పద్మ రమేష్, ఉపాధ్యక్షులుగా అందే చిరంజీవి, గడ్డం శ్రీనివాస్, కార్యదర్శులు సుప్పని రాజు, కార్యదర్శిగా అంద చంద్రశేఖర్ ర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొంట్యాల బాలకృష్ణ, జిల్లా కాశి నాథ్ ,గూడ శ్రీనివాస్,బోడ నరహరి, అల్లి వెంకటేష్, అంద్యాల శ్రీధర్, గత్క నరహరి తోపాటు పలువురు పెద్దలు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎంపిటిసి పెద్దప్పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విలేజ్ పార్క్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన బోర్ల గ్రామమాజీ ఎంపిటిసి సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి.జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసిఘనంగానివాళులుఅర్పించారు స్వాతంత్ర్య సాధనకోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూవారి ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరం పున రంకితం కావాలని ఆకాంక్షిస్తూ. గ్రామ ప్రజలందరికీ 59వస్వాతంత్ర్య దినోత్సవశుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులుపట్లోళ్ల దేవేందర్ రెడ్డి, సునుగురుబసవయ్య, కమ్మరి నర్సింలు,గుజ్జరి రంజిత్ కుమార్, కమ్మరిచిన్నగంగారం, మాజీ మజీద్ సెక్రెటరీసయ్యద్ మంజూర్, మాజీఉప సర్పంచ్ మంద శ్రీనివాస్,బోర్లం గ్రామ స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు సార్, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, పాఠశాల హై స్కూల్ హెచ్ఎం. వెంకటరమణ సార్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం గోపిసార్, మాజీ వార్డ్ మెంబర్ సింగరిసంతోష్ కుమార్ ,మాజీ సదర్స్ దడిగాఅహ్మద్ షేక్ మహబూబ్ మాజీఉపసర్పంచ్ మమ్మాయికాశీరాంపురప్రముఖులు యువజన సంఘాల సభ్యులు, అంబేద్కర్ సంగం సభ్యులు, మైనారిటీ సోదరులు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఎడపల్లి మండలంలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

శ్రావణ శుక్రవారం సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మోక్ష ధర్మ ట్రస్ట్,దాన ధర్మ ట్రస్ట్ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.ఈ సందర్భంగా,వ్రతంలో పాల్గొన్న 50మంది మహిళలకు చీరలు, లక్ష్మీదేవి పీఠాలను బహూకరించారు.ఈ సందర్భంగా మోక్ష ధర్మ ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ... శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని రెండు రాష్ట్రాల్లోనూ ఇలాంటి సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్నామని, హిందూ ధర్మ పరిరక్షణకు, సేవాకార్యక్రమాలకు తమ ట్రస్ట్‌లు కట్టుబడి ఉన్నాయని తెలిపారు.అనంతరం, మోక్ష ధర్మ ట్రస్ట్ పోచారం విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ సంయుక్తంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశాయి.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజనీ కుమార్,క్యాషియర్ కట్ట లక్ష్మణ్, వీడీసీ సభ్యులు నరేందర్ చారి, పోశెట్టి, పండరి, దాన ధర్మ ట్రస్ట్ వెంకట్ వి, మోక్ష ధర్మ ట్రస్ట్ సభ్యులు నరేశ్, కీర్తన రాజ్, మల్లికార్జున్, సుధలతో పాటు గ్రామస్తులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి చేదోడుగా నిలుస్తున్న పూర్వ విద్యార్థులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా,ఎడపల్లి మండలం, జాన్కంపేట్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులను అందజేసి ఆ పాఠశాలలో పూర్వం చదువుకున్న విద్యార్థులు తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. 1999-2000 బ్యాచ్‌కు చెందిన ఈ పూర్వ విద్యార్థులు సుమారు రూ. 8,000 విలువైన టై, బెల్టులను పాఠశాలలోని విద్యార్థులందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న తమలాంటి వారికే ఈ సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు తోచిన సహాయం చేయడం ద్వారా తమ బాధ్యతను నెరవేర్చుకోవడంలో ఆనందం లభిస్తుందని వారు అన్నారు.గ్రామంలోని ఇతర యువకులు కూడా ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.పూర్వ విద్యార్థులు ముందుకు వస్తే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులతో పాటు, హెడ్మాస్టర్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు"

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

### ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్. నిరంజన్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన చైర్మన్ పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, మత్స్య శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను, వివిధ శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అదేవిధంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
పంద్రాగస్టు వేడుక

### అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. జిల్లా కేంద్రంలోని స్నేహా సొసైటీ రూరల్ రికన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థకు చెందిన దివ్యాంగులైన చిన్నారులు దేశభక్తి గేయాలపై ప్రదర్శించిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ, పంద్రాగస్టు వేడుక శోభను మరింతగా పెంపొందింపజేసింది. చిన్నారులను ముఖ్య అతిథి అయిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ అఫ్ వార్త, నాగారం

భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాహసిల్దార్ కార్యాలయం లో తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ ఈ బాబురావు ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీవో మారయ్య పోలీస్ స్టేషన్లో సీఐ నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ బీ ఏవో కృష్ణ కాంత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాజు మహిళా మండలి సమైక్య కార్యాలయంలో ఏపీఎం వెంకన్న లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంచినీళ్ల మహేందర్, బిఆర్ఎస్ కార్యాలయంలో కల్లెట్లపల్లి ఉప్పలయ్య జాతీయ జెండాలు ఎగరవేసి జాతీయ గీతం ఆలపించి గౌరవ వందనం స్వీకరించారు. మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలకు (మండల విద్యా వనరుల అధికారి కార్యాలయంలో, తాసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారి ) కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు వేడుకలకు గైర్హాజర్. ఈ కార్యక్రమంలో ఎస్సై ఐలయ్య డ , ముత్తయ్య గిరి, పి ఆర్ ఎ ఈ ఈ మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాంప్ ఆఫీస్, జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి టి. వినయ్ కృష్ణారెడ్డి తన క్యాంప్ ఆఫీస్ తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హోదాలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, టీజీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి అమృత్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## "న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా న్యాయవాది పరిషత్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరం లోని సరస్వతి నగర్ లో గల కార్యాలయం వద్ద పరిషత్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ ఎందరో మానీయుల ఉద్యమ త్యాగ ఫలితంగా సాధించిన స్వతంత్రని నేడు స్వచ జీవనాన్ని గడుపుతున్నామని, దేశ సార్వభౌమత్వానికి సవాలుగా మారిన పాక్ ప్రేరేపిత తీవ్ర వాదాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం సమర్థవంతంగా తిప్పి కొట్టిందని, సైన్యం ధైర్య సాహసం అభినందనీయం అన్నారు. నేటి యువత దేశ భక్తుతో దేశ అభివృద్ధి కోసం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పరిషత్ న్యాయవాదులు బండారి కృష్ణానంద్, కార్తన్ గణేశ్, పదేగేల వెంకటేశ్వర్, సుదర్శన్ రెడ్డి, విగ్నేష్, వెంకట రామనగౌడ్, రవి, జేపీ లోహియా, సురేశ్, తోట శ్రీనివాస్, సింగం అంజలి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా డి.ఐ.జి క్యాంప్ కార్యాలయం ( సి.పి క్యాంప్ కార్యాలయం) లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్ లో అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) కె. రామచందర్ రావ్ జాతీయ జెండాను ఎగురవేశారు.



## "రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా స్నేహా సొసైటీ ద్వారా నృత్యకళా నైపుణ్యం"

### ఆకట్టుకున్న దివ్యాంగుల ప్రదర్శన

### స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో స్నేహ సొసైటీ కృషికి తగిన ఫలితం

### రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ చేతులమీదుగా ప్రశంసలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా స్నేహా సొసైటీ దివ్యాంగుల ద్వారా నృత్యకళా నైపుణ్యం ప్రదర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం వేళ నిజామాబాద్ లో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. రాష్ట్రంలోనే తొలిసారిగా మానసిక దివ్యాంగులు ఇండిపెండెన్స్ డే నాడు ప్రభుత్వ కార్యక్రమంలో ప్రదర్శన ఇచ్చారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 75 మంది మానసిక వికలాంగులు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అద్భుతంగా నృత్యం చేసి ప్రతిభ కనబరిచారు. నిజామాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ఇందుకు వేదికగా నిలిచింది. జై హో.. జై హో అంటూ సాగిన పాటపై మానసిక దివ్యాంగులు చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మానసిక దివ్యాంగుల ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా తిలకించారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీసు కమిషనర్ సాయి చైతన్య సైతం ప్రదర్శనను చూసి మానసిక వికలాంగులను అభినందించారు. రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్ధయ్య, అందుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ చేతుల మీదుగా ప్రదర్శనకు గానూ సిద్ధయ్య, జ్యోతిలు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారు. వాస్తవానికి వారు అందరిలాంటి వారు కాదు.. , మానసిక వికలాంగులు... సమాజంలో చిన్న చూపునకు వివక్షకు గురవుతున్న వారు. అయినా స్నేహా సొసైటీ ఆధ్వర్యంలో అనేక నైపుణ్యాలు పొందు తున్నారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా స్నేహా సొసైటీ ద్వారా వారి నృత్య కళా నైపుణ్యం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించే అవకాశం వచ్చింది. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఈ అవకాశం ఇప్పించి అరుదైన గౌరవం సొంతం చేసుకున్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో మానసిక దివ్యాంగులు ప్రతిభను చూపించినందుకు స్నేహా సొసైటీ తరపున సిద్ధయ్య జ్యోతిలు ఆనందం వ్యక్తం చేశారు.

## దుర్మార్గానికి అద్దం పట్టిన సంఘటన....

### నిజామాబాద్ జిల్లాలో సొంత కూతురిపై తండ్రి లైంగిక దాడి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి - నవీపేట్



నిజామాబాద్ జిల్లాలోని నవీపేట్ మండలంలో ఒక హృదయవిదారకమైన సంఘటన వెలుగులోకి వచ్చింది.పదేళ్ల సొంత కూతురిపై తండ్రి లైంగిక దాడికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి.బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు ఆటో డ్రైవర్. గత కొంతకాలంగా అతను వంట పనులకు కూడా వెళ్తున్నాడు. ఇటీవల ఒక రోడ్డు ప్రమాదంలో అతని ఆటో దెబ్బతినడంతో రెండు నెలలుగా ఇంటి వద్దే ఉంటున్నాడు.ఇదే అదనుగా భావించి,తన పదేళ్ల కూతురిపై అసభ్యకరంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు.బాధితురాలి తల్లి ఆగస్టు 14న నవీపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తన భర్త తన పెద్ద కూతురితో అసభ్యకరంగా ప్రవర్తించాడని,అశ్లీల వీడియోలు చూపిస్తూ లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ దారుణాలు నిజామాబాద్లో అద్దె ఇంట్లో ఉన్నప్పటి నుంచి కూడా జరుగుతున్నాయని తెలిపింది.ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించడంతో భయపడి ఆ బాలిక ఎవరికీ చెప్పలేదని ఫిర్యాదులో పేర్కొంది. ఆగస్టు 7న తన కూతురిపై మళ్ళీ లైంగిక దాడి జరిగిందని, ఆ తర్వాత ఈ నెల 9న రాఖీ పండుగ సందర్భంగా పుట్టింటికి వెళ్ళినప్పుడు కూతురు ఈ విషయాలన్నీ తనతో చెప్పిందని బాధితురాలి తల్లి తెలిపింది.దీనిపై తన కుటుంబ సభ్యులతో కలిసి భర్త కుటుంబ సభ్యులను నిలదీయగా,కేసు పెడితే చంపేస్తామని బెదిరించారని ఆమె వాపోయింది.కుల పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో,ఆలస్యంగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.భార్య ఫిర్యాదు ఆధారంగా నవీపేట పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.ఈ కేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు పండగ వాతావరణాన్ని తలపించాయి.ఈ వేడుకల్లో మండల, గ్రామ స్థాయి అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగాయి.మహాత్మా గాంధీ, డా. బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్, తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దత్తాత్రి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రమ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అలాగే, అన్ని గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు,అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది జెండా వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.సహకార సంఘాల వద్ద సొసైటీ చైర్మన్లు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎడపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు కూడా జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకల్లో పాలుపంచుకున్నారు.జెండా వందనం తర్వాత, అధికారులు,నాయకులు ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా పలు పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేష ధారణలతో ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చి అందరినీ అలరించారు.



PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
16-08-2025
9

# కుంగి, నెర్రెలు పట్టిన మారేడు గుండా చెరువు కట్ట

- మారేడు కొండ చెరువుకు మరోసారి పొంచి ఉన్న ప్రమాదం
- అధికారులు అప్రమత్తం కాకుంటే అంతే సంగతులు



**అధికారులు అప్రమత్తం కావాలి**
**కుంగిన కట్టకు మరమ్మతులు చేపట్టాలి**
**మత్స్య సహకార సంఘం చైర్మన్ సాదశంకర్ , డైరెక్టర్లు**



కుంగిన మారేడు కొండచెరువు కట్టకు మరమ్మతులు చేపట్టేందుకు అధికారులు అప్రమత్తం కావాలని లక్ష్మీదేవి పేట మత్స్య సహకార సంఘం చైర్మన్ సాదశంకర్ అన్నారు. చైర్మన్ తో పాటు డైరెక్టర్లు కలిసి చెరువు కట్టని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కట్టని పరిశీలించి మరమ్మ తులు చేపట్టాలని అధికారులను వారు కోరారు.

టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట శివారులో గల మారేడు కొండ చెరువుకు మరోసారి ప్రమాదం పొంచి ఉంది. మరమతు చేపట్టిన చెరువు కట్ట రెండుచోట్ల కుంగి పోయింది. పలుచోట్ల లోతైన నేర్రలు పట్టి ప్రమాద భరితంగా మారింది. గత రెండేళ్ల క్రితం కురిసిన అతి భారీ వర్షాల కారణంగా చెరువు కట్ట నాలుగు చోట్ల తెగిపోయింది. దీనితో రైతులు పంట నష్టపోవడమే కాక రెండేళ్ల పాటు తమ భూములను పడావుంచారు. చెరువు కట్ట మరమ్మతుకు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం టెండర్ కి పిలిచి కాంట్రాక్టర్ చేత కట్ట మరమ్మతులు చేయించారు. అయితే కట్టకు పలుచోట్ల గండ్లు పూడ్చిన కాంట్రాక్టర్ చెరువుకు అదనంగా మరొక తూము ఏర్పాటు చేయడమే కాక మత్తడి వెడల్పు సైతం పెంచారు. ఇటీవల కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువులోకి మత్తడి మట్టం నీరు చేరింది. అయితే వర్షాల కారణంగా చెరువు కట్టకు పెద్ద కండ్లు పడ్డ చోట చేపట్టిన మరమ్మతు పనులు అంతత్తమాత్రంగానే ఉండడంతో కట్ట రెండు చోట్ల కృంగిపోయింది. అలాగే పొడవైన లోతైన నెర్రలు పట్టడంతో కట్టకు పగుళ్లు ఏర్పడి తెగిపోయే పరిస్థితి ఉన్నట్లు స్థానిక రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కుంగిన కట్టకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# బీసీ కమిషన్ చైర్మన్‌కు స్వాగతం పలికిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్న రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్. నిరంజన్ నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద ఆయనను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఇతర అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. చైర్మన్ కు స్వాగతం పలికిన వారిలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



బిక్కనూర్ మండల కేంద్రంతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయలు, విద్యాసంస్థలు, వివిధ సంఘాలు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జెండాను ఆవిష్కరించి జాతీయగీతం ఆలపించారు. తాసిల్దార్ ఆఫీస్ లో ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో సిఐ, సంపత్ కుమార్. ఎస్సై,ఆంజనేయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, హేమిమా తో పాటు సిబ్బంది, మండల విద్యాధికారి రాజగంగారెడ్డి, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ, సంకీర్త్, ఐకెపి కార్యాలయంలో ఎపిఎం ,సాయిలు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# భారత దేశ చరిత్రలో పంద్రాగస్టు ప్రాముఖ్యత సంతరించుకున్న రోజు

**దేశ స్వాతంత్రానికి మార్గం సుగమం చేసిన స్వతంత్ర సమరయోధులను మరువలేని రోజు**

టైమ్స్ అఫ్ వార్త: యాదాద్రి జిల్లా ప్రతినిధి





1947 లో 200 సంవత్సరాల బ్రిటిష్ వలస పాలన నుండి దేశం సాధించిన స్వాతంత్రాన్ని సగర్వంగా యావద్దేశం ఆగస్టు 15న 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుంది. భారతదేశ చరిత్రలో ఈరోజు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న రోజు, ఎందరో స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాల పలితంగా సాధించుకున్న స్వతంత్ర దినోత్సవానికి పండుగ వాతవర్ణంలో వాడ వాడన గ్రామ గ్రామాన దేశ వ్యాప్తంగా సగర్వంగా కుల మతాలకు అతీతంగా జరుపుకునే రోజని తెలంగాణ శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేడ్ రెడ్డి తెలిపారు. 79వ, భారత స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని , తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ముఖ్య అతిధి గా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యసమర యోధులకు, అమర వీరుల కుటుంబాలకు, జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, అధికారులకు, అనధికారులకు, కర్షక, కార్మిక, పాత్రికేయులకు, విద్యార్థినీ విద్యార్థులకు 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ప్రపంచ చరిత్రలో ఆగష్టు, 15 కు విశిష్టస్థానం ఉందని. రెండు వందల సంవత్సరాల పాటు ఆంగ్లేయుల నిరంకుశ పాలనలో ఉన్న మన జాతి స్వేఛ్ఛా వాయువులను పీల్చిన రోజు ఈరోజు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా, తర్వాత తరం వారైనా బానిస బ్రతుకులు అనుభవించకుండా స్వతంత్రజీవితాన్ని అనుభవించాలనే మహాశయంతో స్వాతంత్ర్య పోరాటం లో ఎందరో మహానుభావులు సమిధలైనారు. ఈ పవిత్రమైన రోజున ఆ త్యాగధనులందరికి నా జోహార్లు అర్పిస్తున్నాను. అట్టి మహనీయుల ఆదర్శాల స్ఫూర్తితో వారి అడుగుజాడలలో పయనిస్తూ పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేయాలని కోరుతున్నాను. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్–2047 ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక కాదు. ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం. యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయు లు, బ్యాంకర్లకు మరియు శాంతి భద్రతలు పరిరక్షిస్తున్న పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు మరియు విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు తెలియచేస్తూ ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదాం. ఆ దిశలో మనమందరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రం లో యాదాద్రి భువనగిరి జిల్లా ను అగ్రగామిగా నిలుపుదాం. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి అక్షాంశ్ యాదవ్, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా అధికారులు , అమరవీరుల కుటుంబ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు .

# పాఠశాలకు చేయూత అందించిన పూర్వ విద్యార్థులు

- 1990- 91 పూర్వ విద్యార్థుల విశేష కృషి
- దాశరథి అగ్ని ధార కళావేదిక ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





చిన్నగూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990–91 విద్యా సంవత్సరం పూర్వవిద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి ముందడుగు వేశారు. సుమారు రూ.80 వేలు సమకూర్చి 'దాశరథి అగ్నిధార కళావేదిక'లిలి నిర్మించారు. ఈ కృషిలో ఎన్నారై జయ్యారం గ్రామానికి చెందిన లిలివీరన్నలిలి ముఖ్య సహాయం అందించారు. కళావేదికను స్థానిక లిలితహసిల్దార్, ఎంపీడీవో యాకయ్యలిలి శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభలో వక్తలు మాట్లాడుతూ చిన్నగూడూరు కవులు, రచయితలు, కళాకారులు, మేధావులు, రాజకీయ నాయకులను వెలుగులోకి తీసుకొచ్చిన గ్రామమని గుర్తుచేశారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే స్వయంగా ఖర్చులు భరించి కళావేదిక నిర్మించడం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి మరింతమంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్, పూర్వవిద్యార్థులు జక్కి నాగేష్, మీర్జా మునవర్ బేగ్, కోణం శ్రీను, వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.


# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

- మహనీయుల త్యాగ ఫలం స్వాతంత్ర్య భారతం
- దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం తాసిల్దార్ సంపత్ కుమార్,
- ఎంపీడీవో కిన్నెర యాకయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో 79వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నగూడూరు ఎంపీడీవో కార్యాలయంలో, గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్య జెండా ఎగురవేశారు. ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ సంపత్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. . జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ ఉపాధ్యాయులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఎస్సీ కాలనీలో యూత్ సభ్యులు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితం నేటి స్వతంత్ర భారతం అని అన్నారు.ఆ నాడు బ్రిటిష్ పాలకుల పరిపాలనలో అనేక మైన అరాచకాలు అకృత్యాలు ప్రజలపై జరిగేవని భారతీయ ప్రాచీన దేవాలయాలు, మరియూ కట్టడాలను ధ్వంసం కావించబడ్డాయని ప్రజలపై వారి నియంతృత్వ పాలనా విధానాలా వల్ల అనేక రకాలుగా పన్నుల రూపంలో పీడించి బ్రిటిష్ వారు మనల్ని మన భారతీయ సంపదలను దోచుకు తిన్నారని ఆనాడు మహాత్మా గాంధీ , జవహర్ లాల్ నెహ్రూ,సుభాష్ చంద్ర బోస్,అల్లూరి సీతారామరాజు, లాంటి వారు బ్రిటిష్ వారిని ఎదిరించారన్నారు. అనేక మంది మహనీయులు భారత స్వాతంత్ర్యం కోసం ఉద్యమాలు, సత్యాగ్రహాలు చేసి ఎందరో వీరులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి బ్రిటిష్ వారిని మన దేశం నుంచి పంపించారని వారు మన దేశం నుంచి వెళ్లి పోయిన రోజును మన భారతీయులు స్వాతంత్ర్య దినంగా జరుపుకుంటారని గుర్తుచేశారు. మహనీయులు కలలు కన్న స్వాతంత్ర్య భారత కాంక్షలను మన దేశ ప్రజలు యువకులు సాధించాలని,ముఖ్యంగా యువత తోనే దేశ భవిష్యత్ అభివృద్ధి చెందుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్యతోనే యువత సన్మార్గంలో వెళ్ళటం సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రామ్ రెడ్డి, మూల మురళీధర్ రెడ్డి, ఆర్ ఐ నారాయణ ,తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నగేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్, ఆదామ్, బిక్కు నాయక్, చెన్నయ్య, దాసరి శీను, గాడి పెల్లి అనిల్, గంగరబోయిన శీను, గ్రామపంచాయతీ సిబ్బంది, ఎస్సీ కాలనీ యువకులు, ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి జిల్లా ప్రతినిధి

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏ సంజీవ రెడ్డి కార్యాలయం ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన అనంతరం జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గారు సుభాష్ చంద్రబోస్ గారుఎందరో మహనీయులు స్వాతంత్రం కోసం బ్రిటిష్ పై పోరాటం చేసి బ్రిటిష్ వారిని తరిమి కొట్టిమనకు స్వేచ్ఛాయుత జీవితాన్ని ప్రసాదించిన రోజుగా భావించాలి ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల నుంచి చేయనటువంటి కార్యక్రమాలని కాంగ్రెస్ ప్రభుత్వంప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుంది ముఖ్యంగా సన్నబియ్యం ఉచిత కరెంట్ రైతు రుణమాఫీ ఫ్రీ బస్ మహిళలకు కల్పించడం ఐదు లక్షలతో ఉచిత ఇంటి నిర్మాణం పేదవాడికి రైతు భరోసా రైతు బీమా పది లక్షల వరకు ఉచిత వైద్యం వంటివి అనేక రకాల కార్యక్రమంలో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కల్పించడం జరిగింది కావున రాబోయే రోజుల్లో సర్పంచ్ ఎలక్షన్స్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసేవారు సంసిద్ధులుగా రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలని ప్రజలకు తెలియజేయుల్లో ముందుండాలని అన్నారు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీయుద్దీన్ గౌరీ, ఖమ్మం భద్రాచలం కోఆర్డినేటర్ పొత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ స్టేట్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ ద్వాప కృష్ణారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోల్కొండ తదితరులు పాల్గొన్నారు.

# "రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో"

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు పాకాల నరసింహారావు అధ్యక్షతన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అధ్యక్షుడైన ఈ సంవత్సర కాలంలో చేయగల సేవా కార్యక్రమాలను తెలియజేస్తూ ఇప్పటివరకు ఈ 30 రోజుల కాలంలో 300 మంది గర్భిణీ స్త్రీలకు పోశాక ఆహార కిట్లను అందించడం జరిగిందని, అవయవదాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రమేష్, రోటరీ కాకతీయ రీజియన్ ట్రైనర్ రంజిత్ సింగ్ ఠాకూర్, సభ్యులు, పాఠశాల ప్రిన్సిపల్ లతా గౌడ్ , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
16-08-2025
10

# రెపరెపలాడిన మువ్వెన్నల జాతీయ పతాకం





**వర్ధన్నపేట,ఆగస్టు15,టైమ్స్ఆఫ్ వార్త:**
వర్ధన్నపేట మండలం ఇల్లందలోనీ గాంధీ సెంటర్ లో ముది రాజుల కుల బంధువుల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కుల పెద్దమనిషి, మాజీ సర్పంచ్ సుంకరి సాం బయ్య ముదిరాజ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు పిట్టల భాస్కర్, పిట్టల కుమా రస్వామి, మట్టపల్లి సుభాష్, సుంకరి స్వామి, సంగినేని భీమ్ రాజ్, సుంకరి ప్రశాంత్, సుంకరి బిక్షపతి, పండుగ బాబు, పిట్టల రాజు, కుమ్మం రాములు, సుధాకర్, పౌడి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చైతన్య సమితి ఆధ్వర్యంలో...

వరంగల్ కరిమాబాద్ లో సమాచార హక్కు చైతన్య సమితి రాష్ట్ర కన్వీనర్, వ్యవస్థాపక అధ్యక్షుడు సాదుల పూర్ణచందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ హక్కులను విని యోగించుకోవాలి. ఎక్కడ అన్యాయం జరిగిన సామాన్యునికి న్యాయం జరిగే వరకు బాధితులకు అండగా ఈ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చైతన్య సమితి సభ్యులు చిమ్మని లత రాష్ట్ర మహిళా కన్వీనర్, మలిపెద్ది సునీత, ఆడెపు శ్రీనివాస్ రాష్ట్ర మెంబర్, గుటోజు వేణు రాష్ట్రం నెంబర్, వరంగల్ జిల్లా మహిళ కన్వీనర్ శ్రీరామ్ పద్మ, వరంగల్ జిల్లా మహిళా కో కన్వీనర్ ఆడెపు కల్పన, వరంగల్ జిల్లా మెంబర్ మాదాసు లత వరంగల్ జిల్లా నెంబర్, మిట్టపల్లి ప్రసాద్ వరంగల్ మండల కో కన్వీనర్, నారాయణగిరి శ్రీనివాస్ వరంగల్ జిల్లా కో కన్వీనర్ జిల్లా మెంబర్స్ నూక స్వరూప, పిట్టల సుజాత, మలిపెద్ది నారాయణ, సునీత, వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ పిట్టల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ అడగబోయి బైక్ ఢీకొట్టి.. ఇద్దరికీ గాయాలు...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



రోడ్డుపై వెళ్తున్న ఒక వ్యక్తిని లిఫ్ట్ అడగగా,అతన్ని బైక్ ఢీకొట్టిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామం వద్ద జరిగింది. ఈ ప్రమాదంలో లిఫ్ట్ అడిగిన వ్యక్తితో పాటు బైక్ నడుపుతున్న వ్యక్తి కూడా గాయపడ్డారు. గురువారం రాత్రి, నిజామాబాద్‌లోని వినాయక్ నగర్‌కు చెందిన రాజేంద్ర ప్రసాద్ అనే వ్యక్తి బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై నడుచుకుంటూ వెళు తున్నాడు. అదే సమయంలో,బోధన్ వైపు నుండి నిజామాబాద్ వెళ్తున్న జల్ల ప్రవీణ్ అనే వ్యక్తి టిఎస్ 16 ఈసి 4169 బైక్ పై వస్తున్నాడు. రాజేంద్ర ప్రసాద్ బైక్‌ను చూసి లిఫ్ట్ అడగడానికి ప్రయత్నించాడు. అయితే,చీకటిగా ఉండటంతో బైక్ నడుపుతున్న ప్రవీణ్ ఆందోళనకు గురై, నియంత్రణ కోల్పోయి నేరుగా రాజేంద్ర ప్రసాద్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న ప్రవీణ్‌కు తలకు తీవ్ర గాయాలయ్యాయి, అలాగే రాజేంద్ర ప్రసాద్ కూడా గాయపడ్డాడు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన ఇద్దరినీ అంబులెన్స్‌లో బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అమ్రాద్ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ నుండి స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్**
మాక్లూర్ మండలంలోని అమ్రాద్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్‌లిలి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ దుస్తులు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు హెచ్. విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. లక్ష్మీనారాయణ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 15 ఆగస్టు వేడుకల సందర్భంగా జరిగిన కోకో, కబడ్డీ క్రీడాపోటీల్లో విజేతలైన బాలబాలికలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధంగా ఉ పన్యాస పోటీల్లో పాల్గొన్న ఐదుగురు విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, లయన్స్ క్లబ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశ్రమాన్ని నిర్మాణం చేసినంతవరకే నాది

## దీనిని నిర్వహించాల్సిన బాధ్యత, అవకాశం ఆసక్తి ఉన్న వారిది
## సాయిగంగా శరణాలయ ట్రస్టీ భూమారెడ్డి
## ఆశ్రమానికి 20 కుర్చీలు అందజేసిన ఆర్యవైశ్య మహిళ మండలి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



సమాజ సేవా కార్యక్రమాల్లో భాగంగా తన వంతు బాధ్యతగా వృద్ధుల కోసం ఆశ్రమాన్ని నిర్మించిన వరకే తనదిగా భావిస్తూ ఆ తర్వాత ఈ ఆశ్రమాన్ని ముందుకు నడిపించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిది అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఈ ఆశ్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని సాయి గంగా శరణాలయ ట్రస్టీ భూమారెడ్డి అన్నారు. శ్రీ ఆర్యవైశ్య పట్టణ మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ ఆశ్రమానికి 20 కుర్చీలు అందజేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని దయ, ఆశీర్వాదం వల్ల తనకు అన్నీ ఉన్నప్పటికీ ఇలాంటి నిరాశ్రయుల కోసం తన వంతు బాధ్యతగా ఆశ్రమం కల్పించాలనే ఉద్దేశంతో ప్రశాంతమైన వాతావరణంలో ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశానని తెలిపారు. ఇందులో ఉండే వృద్ధులకు సేవలు అందించడంతో పాటు తమకు అవసరమైన సమయాల్లో ఈ సందర్శించి సేదదీరేందుకు ఎల్లవేళలా ఆహ్వానం ఉంటుందని ఆయన సందర్శకులకు సూచించారు. ముఖ్యంగా ఇందులో ఎన్నో ఆధ్యాత్మిక, ఆరోగ్యపరమైన మొక్కలు, వృక్షాలు ఉన్నాయని వివరించారు. అంతేకాకుండా ప్రతిరోజు సాయం త్రం సుమారు నాలుగు గంటల పాటు ఈ వృద్ధాశ్రమంలో ఉంటున్న వారితో పాటు వారికి సేవలందిస్తూ ఆయన సతీమణితో కలిసి ఇక్కడ గడపడం ఒక బాధ్యతగా కొనసాగిస్తున్నామ న్నారు. ఇదే స్ఫూర్తితో మహిళా మండలి సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీ ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్ష కార్యదర్శులు శీతల్, భాగ్యలక్ష్మి నాయకత్వంలో మహిళా సభ్యులంతా కలిసి ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అన్నారు. మహిళలంతా సమాజసేవ కోసం శ్రీకారం చుట్టడం పట్ల సభ్యులందరినీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రావణి, దివ్య ములుగు, జోష్నా, రమ, జ్యోతి, ఉ మారాణి, మాధురి, వర్ష, సుష్మ, పద్మ, కీర్తి, సౌమ్య, లక్ష్మి, రజిత, దివ్యశ్రీ, శైలజ, వసంత, శిరీష, సవిత తదితరులు పాల్గొన్నారు.

# నాగాలాండ్ గవర్నర్ గణేశన్ కన్నుమూత

చెన్నై : నాగాలాండ్ గవర్నర్ గణేశన్ శుక్రవారం కన్నుమూశారు. ఈ నెల 8వ తేదీన కిందపడి గాయాలు అయిన 80 సంవత్సరాల గణేశన్ ఇక్కడి అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తలకు బలమైన గాయాలు కావడంతో ఆయన కోలుకోలేకపొయ్యారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. 1945లో తంజావూర్‌లో జన్మించిన గణేశన్ చిన్ననాటనే ఆర్‌ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులు అయ్యారు. సంఘ్ కార్యకర్తగా చురుగ్గా వ్యవహరించారు. 1991లో తమిళనాడు బిజెపిలో చేరిన గణేశన్ పార్టీని అన్ని స్థాయిల్లో బలోపేతం చేసేందుకు పాటుపడుతూ వచ్చారు. మధ్యప్రదేశ్ నుంచి బిజెపి కోటాలో రాజ్యసభ సభ్యులుగా వ్యవహరించారు. తరువాత ఆయనను ముందుగా మణిపూర్ గవర్నర్‌గా నియమించారు. 2022లో బెంగాల్ అదనపు గవర్నర్ బాధ్యతలు కూడా నిర్వర్తించారు. 2023 ఫిబ్రవరి నుంచి నాగాలాండ్ గవర్నర్‌గా ఉంటూ వస్తున్నారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం...

## ఆర్టిసి బస్సును డీ కొట్టిన లారీ
## 30 క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన స్థానికులు, పోలీసులు

**రాయపర్తి,ఆగస్టు15,టైమ్స్ఆఫ్ వార్త:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం శివారు జాతీయ రహదారి (563)పై ఆర్టీసీ బస్ ను లారీ ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వరంగల్ నుండి ఖమ్మం వైపు వెలుతున్న ఆర్టిసి బస్ ను వరంగల్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో సుమారు 30 మంది ప్రయా ణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్ లో సుమారు 60 మంది ప్రయాణికులు వున్నట్టు ప్రాథమిక సమాచారం. సంఘటన సమాచారాన్ని స్థానికులు పోలీసులకు అందించగానే వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు.



## ఇల్లంద గ్రామ మత్స్యకారులకు తీవ్ర గాయాలు

ఇల్లందలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకుని, చేప పిల్లలు తీసుకురావడానికి మత్స్యకారులు అధ్యక్షుడు సుంకరి స్వామి, ఉపాధ్యక్షుడు మట్టపల్లి సుభాష్, కార్యదర్శి సంగినేని భీమ్ రాజ్ రాజమండ్రికి వెళుతున్న క్రమంలో రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారులో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కోసం వారిని ఆసుపత్రికి తరలించారు.



# ఓట్ చోర్... గద్దె చోడ్.. నినాదం గడప గడపకు తీసుకెళ్లాలి

## ప్రజాస్వామ్యాన్ని బిజెపి కూని చేస్తుంది
## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి
## మాసాని చెరువు నుంచి నిజాంసాగర్ కెనాల్ కు నీళ్లు విడుదల



**టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ రూరల్**
కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఓట్లను చోరీ చేసిందని రాహుల్ గాంధీ నిరూపిం చారని, ఓట్ చోర్... గద్దె చోడ్.. నినాదంతో ప్రతి వాళ్లకు గడప గడపను తీసుకెళ్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. భారతదేశ రాజ్యాంగం గొప్పదని, అనేకమంది మహనీయుల త్యాగాల వల్ల స్వాతంత్రం వచ్చిందని, మన దేశం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రాణ త్యాగాలు చేశారని, స్వాతంత్రం వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అధ్యక్షునిగా బిఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ నియమించింది అని అన్నారు. బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో 90 వేల దొంగ ఓట్లు కొత్తగా చేర్చారని, బీహార్లో చాలా ఓట్లు తొలగించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఓటు హక్కు అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. జై బాబు జై భీమ్ జై సంవిధన్ భాగంగా గ్రామ గ్రామాన గడపగడపకు వెళ్లి ఓట్ చోర్.. గద్దె చోడ్ అనే నినాదంతో ముందుకు సాగుతూ ప్రజలకు వివరిస్తామని అన్నారు. అలాగే మోపాల్ మండలం న్యాల్కాల్ గ్రామంలోని మాసాని చెరువుకు అలీ సాగర్ లిఫ్ట్ నుంచి నీటి విడుదల చేయగా, శుక్రవారం రోజు చెరువు నుంచి కాల్వకు ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి నీటిని విడుదల చేశారు. పదిహేను వేల ఎకరాలకు పంట పొలాలకు ఈ నీరు చేరుతుందని అన్నారు. ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ తో మాట్లాడిన తర్వాత నీటిని వదలడం జరిగిందని,రైతుల రైతులు సంతోషంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రైతులకు ఎరువులు విత్తనాలు సకాలంలో ఇచ్చినమని, వదిన నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని పంట పొలాలు సరిపోయేంత వాడుకోవాలని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీ ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రాథమిక సహకార సంస్థలు తీరు బాగుందని లాభాల్లో ఉన్నాయని అన్నారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు రుణమాఫీ రైతు భరోసా వంటి పథకాలను అమలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ మోహన్, మండల అధ్యక్షుడు సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ రావు, సతీష్, పెద్ద ఎత్తున రైతులకు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**





మాక్లూర్ మండలపరిదిలోని అన్నిప్రభుత్వ ,ప్రయివేట్ పాఠాశాల ల్లో, కార్యాలయాల్లో అధికారు లు త్రివర్ణపతాకాలను ఎగురవేసి జాతీయగీతం ఆలపిస్తూ జెండావందనంచేశారు. మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ రాజశేఖర్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు ఈ సందర్భంగా పిల్లలకు పెన్నులు,నోట్ బుక్కులు పంపిణి చేశారు. ఆయనమాట్లాడుతూ, విద్యార్థులు విద్యార్థి దశనుండి దేశాభక్తి అవలంబించుకోవాలని అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ బ్రహ్మానంద, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ త్రివర్ణపతాకాలను ఎగురవేసి జాతీయగీతం ఆలపించి వందనం చేశారు. అలాగే మాక్లూర్ కేంద్రములో విడిసి అధ్యక్షులు ప్రసాద్, గ్రామపంచాయతిలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్,సొసైటీలో సొసైటీ ఛైర్మెన్ బూరోళ్ల అశోక్ జాతీయ జెండాను ఎగురవేసి జండావందనం చేశారు. ఛైర్మెన్ మాట్లాడుతూ ప్రతి యువ కుడు దేశభక్తిని అవలంబించికోవాలని,దేశం రక్షణ కోసం సైన్యంలోచేరాలని కోరారు. ఎందరో మహానుబావుల త్యాగఫలం ఈ స్వాతంత్ర్యం అన్నారు. అనంతరం సి ఎం సొసైటీపదవులను 6 నెలలు పొడిగించినందుకు ముఖ్యమంత్రి. చిత్రపటానికి పాసలాభిషేకం చేశారు.

# ఎన్పీడీసీఎల్ ఉద్యోగులకు అవార్డులు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
79వ స్వతంత్ర దినోత్సవ పురస్కరించుకొని ఎన్పీడీసీఎల్ కంపెనీ ఉద్యోగులు వివిధ అవార్డులో అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిలో పోలేవార్ రవి ఏడిఈ క్వాలిటీ కంట్రోల్, జి. శ్రీనివాస్ ఏఈ జన్నెపల్లి, కే. గంగాధర్ సబ్ ఇంజనీర్ ఎస్ పి ఎం నిజామాబాద్, హరీష్ జె ఓ ఓ నందిపేట్, బాలకృష్ణ ఏఎల్ఎం కోటగిరి అవార్డు అందుకున్న వారిలో ఉన్నారు. వీరికి డైరెక్టర్స్ మోహన్ రావు, పి. ప్రభాకర్, మధుసూదన్, తిరుపతి రెడ్డి చేతుల మీదుగా అవార్డులను అందజేశారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
16-08-2025


# ఒక్క చుక్కా వదలం..

(మొదటి పేజీ తరువాయి)..

సిఎం రేవంత్ గుర్తు చేశారు. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అన్నం పెట్టే రైతు అప్పు కోసం ఎవరి దగ్గర చెయ్యి చాచకూడదన్న ఆలోచనతో 'ఇందిరమ్మ రైతు భరోసా' కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశామన్నారు. జూన్ 16న పథకాన్ని ప్రారంభించి కేవలం 9 రోజుల్లో 70,11,184 మంది రైతుల ఖాతాల్లో రూ.తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆయన తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించామని, సన్నాలకు క్వింటాల్‌కు రూ.500ల బోనస్ ఇస్తున్నామని ఆయన అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నామని సిఎం రేవంత్ తెలిపారు. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల తమకున్న చిత్తశుద్ధి అని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసిందని, అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశామని సిఎం పేర్కొన్నారు.

## కాంగ్రెస్ డిఎన్ఏలోనే సామాజిక న్యాయం

పదేళ్ల తర్వాత పేదల సొంతింటి కలలకు మళ్లీ రెక్కలు తొడిగామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నేడు గ్రామాల్లో పేదల ఆత్మగౌరవ ప్రతీకలుగా కనిపిస్తున్నాయన్నారు. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని అందుకు గాను రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని నాలుగు ఐటీడిఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, సామాజిక న్యాయం కాంగ్రెస్ డిఎన్ఏలోనే ఉంది.

## డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంటరీ

ఇటీవల 72వ ప్రపంచ సుందరి పోటీలకు హైదరాబాద్ వేదిక అయ్యిందని, దీంతో మన చారిత్రక కట్టడాలను, వారసత్వ సంపదను ప్రపంచ దేశాలకు చూపించే అవకాశం కలిగిందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దేశంలోనే ఇది మొదటి సారి అని, గత ఏడాది హైదరాబాద్‌లో వరల్డ్ గ్లోబల్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) సదస్సు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీని ప్రత్యేకంగా ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలిపారు. గ్లోబల్ రైస్ సమ్మిట్ ను కూడా మనం హైదరాబాద్ లో నిర్వహించుకున్నామని ఆయన పేర్కొన్నారు. మన ప్రభుత్వం నిర్వహించిన బయోఏషియా సదస్సుకు 50 దేశాల నుంచి 3,000ల మంది ప్రతినిధులు హాజరయ్యారని సిఎం పేర్కొన్నారు. అంతర్జాతీయ రాజకీయ సదస్సు భారత్ సమ్మిట్- 2025ను మనం హైదరాబాద్ లో నిర్వహించామని, ఈ వేదికల నుంచి మనం తెలంగాణ విజన్ ను ప్రపంచ వ్యాప్తంగా పరిచయం చేశామని, అదే తెలంగాణ రైజింగ్ - 2047 అని దానిని వచ్చే డిసెంబర్‌లో ఈ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించబోతున్నామని ఆయన తెలిపారు.

## స్వచ్ఛమైన, సుందరమైన నగరంగా మార్చే సంకల్పం

మూసీ పునరుజ్జీవం నుంచి మొదలై గ్రామీణ తెలంగాణ వ్యవసాయ వికాసం వరకు 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ లో విస్పష్టంగా ఉండబోతోందని సిఎం రేవంత్ తెలిపారు. వరదలతో అతలాకుతలం అవుతున్న హైదరాబాద్ ను స్వచ్ఛమైన, సుందరమైన నగరంగా మార్చే సంకల్పాన్ని ఈ విజన్ ఆవిష్కరిస్తుందన్నారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుతో హైదరాబాద్ వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే హామీని ఈ విజన్ డాక్యుమెంట్ అందిస్తుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మితమయ్యే భారత్ ఫ్యూచర్ సిటీ ఆధునిక ప్రపంచానికి గేట్ వేగా ఏ విధంగా ఉంటుందో ఈ పత్రం వెల్లడిస్తుందని ఆయన తెలిపారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించే రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణ అభివృద్ధికి రాచమార్గంగా ఎలా నిలవబోతోందో తెలంగాణ రైజింగ్ %-% 2047 లో చెప్పబోతున్నామని ఆయన తెలిపారు. 2047 నాటికి దేశ ప్రగతిలో తెలంగాణది కీలక పాత్రగా చేయడమే తమ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవో జిల్లా కార్యాలయం ఆవరణలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లా అధికారులకు, ఉద్యోగులకు జిల్లా ప్రజలందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనులను స్మరించుకొని, ఉద్యోగులందరూ క్రమశిక్షణతో ఉద్యోగ విధులు నిర్వర్తించి, ప్రభుత్వ పథకాలు ప్రజల చెంతకు చేరవేటలో ప్రముఖ పాత్ర వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని ఆకాంక్షిస్తూ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి నేడు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అందజేసే ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందుకోబోతున్న అధికారులకు, ఉద్యోగ మిత్రులకు ఎంప్లాయిస్ జేఏసీ పక్షాన శుభాభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి తోపాటు ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చుకూరి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు సునీత, శివకుమార్, జిల్లా జాయింట్ సెక్రటరీలు జాఫర్ హుస్సేన్, ఇందిర, అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్, విజయలక్ష్మి, గీతారెడ్డి, మంగమ్మ, సునీల్, ఫోరం అధ్యక్షురాలు విజయలక్ష్మి, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# "జర్నలిస్టు క్రీడా విజేతలకు బహుమతులు"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.క్లబ్ ఆవరణలో అధ్యక్షులు రామకృష్ణ జాతీయ జండా ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల జర్నలిస్టు క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా ఐశ్వర్యం హోమ్స్ అండ్ బిల్డర్స్ ఈ టోర్నమెంట్ కు స్పాన్సర్స్ గా సహకారం అందించారు.క్రికెట్, షటిల్, చెస్, క్యారం పోటీల్లో క్రీడా స్ఫూర్తిని చాటిన జర్నలిస్టులకు ఆ సంస్థ నిర్వాహకులు మంతం మధు బహుమతులు అందజేశారు. నిత్యం విధి నిర్వహణలో ఒత్తిళ్లకు లోనవుతున్న జర్నలిస్టులు ఆటల పోటీలతో ఆ ఒత్తిళ్ళను దూరం చేసుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటారని మంతం మధు అన్నారు. జర్నలిస్టు కార్యక్రమాలకు ఎల్లప్పుడు సహకరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అఖిల్ యాదవ్, పటాకుల భూషణ్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైరా శేఖర్, నిర్వహణ కార్యదర్శి మండే మోహన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం సాలురా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం అవసరమైన ప్లేట్లు పంపిణీ చేశారు. ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాలలో డివిజన్ స్థాయి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. సాలురా మండలం హున్స గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డివిజనల్ స్టాపర్‌గా నిలిచిన ఈశ్వర పల్లవి ని సన్మానించారు.హున్స సహకార సంఘం ఐదువేల నగదు ప్రోత్సాహకాన్ని ఈశ్వర పల్లవికి అందజేశారు. మందర్న, ఖాజా పూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అవసరమైన ప్లేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు మందర్నా రవి, ఉపాధ్యక్షులు కులకర్ణి వినోద్, సంఘ డైరెక్టర్లు సంజీవ్ పటేల్, మార్కెల్ శివకుమార్ ,బి రమేష్,నాగరాజు ,సంగు పటేల్, ఖాజాపూర్ అశోక్, గ్రామ పెద్దలు వీరాయప్ప మహారాజ్, పాఠశాల చైర్మన్ నారాయణ,మందర్నా మాజీ సర్పంచ్ గంగాధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావుకు కమాండేషన్ సర్టిఫికెట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అగ్నిమాపక శాఖలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న పూలోల్ల నర్సింగ్ రావు కమాండేషన్ సర్టిఫికేట్ ను అందుకున్నారు. ఇదివరకు నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ గా పనిచేసి ఇటీవల జరిగిన తాజా బదిలీలలో భాగంగా ఆయన నందిపేట్ ఫైర్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. నర్సింగ్ రావు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అగ్నిమాపక శాఖలో తన వంతు బాధ్యతగా విధులు నిర్వర్తించడంలో పలువురి ప్రశంసలు అందుకున్నారు. అగ్నిమాపక శాఖలో అత్యవసర సేవలందిస్తూ ఆయన చేసిన సేవలకు గాను ప్రభుత్వ యంత్రాంగం గుర్తించింది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన బీసీ కమిషన్ చైర్మన్ ఎస్. నిరంజన్ చేతుల మీదుగా కమాండేషన్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

# నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వాల్సిందే

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వాల్సిందేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి డిమాండ్ చేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రూరల్ నియోజకవర్గం లోని నూతన కలెక్టర్ కార్యాలయం పక్కన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద జాతీయ జెండా ఎగురేశారు. ఈ సందర్భంగా దినేష్ పటేల్ కులాచారి గత రెండు నెలల క్రితం నూతన కలెక్టరేట్ కార్యాలయం పక్కన నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఆ సమయంలో ఆ ఇళ్లు అన్యాక్రాంతం అవుతూ అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయని గుర్తించారు. వెంటనే ఆ ఇళ్లు పేదలకు అందించాలని, ఆగస్టు 14 వరకు గడువు ఇస్తున్నామని ప్రకటించారు. ఆగస్టు 15న నిరుపేదలతో కలసి గృహ ప్రవేశం చేస్తామని హెచ్చరించారు. కానీ, రాజకీయ నాయకుల మాటల్లా ఇది కూడా మాటలకే పరిమితమవుతుందని అనుకున్నప్పటికీ, ఆగస్టు 13న మళ్లీ కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా లేఖ పంపారన్నారు. దీనికి స్పందించిన కలెక్టర్ అదే రోజు మధ్యాహ్నం జిల్లా అధికారులను అక్కడికి పంపి తక్షణ చర్యలు చేపట్టారన్నారు. ఉన్నతాధికారుల విజ్ఞప్తిని గౌరవిస్తూ, గృహప్రవేశం వాయిదా వేసి సహకరించామని దినేష్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా వ్యాప్తంగా కట్టిన అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. బీజేపీ శ్రేణులను ఉద్దేశించి ఆగస్టు 18 నుంచి జిల్లాలో ఎక్కడైతే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఉన్నాయో వాటిని పరిశీలించి పేదల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. చట్టాన్ని ఎప్పుడూ చేతుల్లోకి తీసుకోకుండా, శాంతియుతంగా జాతీయ జెండా ఎగురవేశారు. కానీ ఖాళీగా ఉన్న ఇళ్లను పేదలకు ఇవ్వాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, జగన్ రెడ్డి, ముస్కె సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, అన్వేష్, లక్ష్మణ్, రూరల్ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనం గా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ పట్టణంలో స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ ,తహసీల్దార్ ,మున్సిపల్,ఏసీపీ కార్యాలయం ,మార్కెట్ కమిటీ,పట్టణ,రూరల్ పోలీస్ స్టేషన్ లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విట్ఠల్,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జాదవ్ కృష్ణ, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ చీల శంకర్,పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐలు వెంకటనారాయణ, విజయ్ బాబు,ఎస్సై మచ్చేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా బోధన్ మున్సిపల్ లో పనిచేస్తున్న 14 మంది ఉద్యోగుల సేవలను గుర్తించి వారికి ప్రశంస పత్రాలు,నగదును సబ్ కలెక్టర్ వికాస్ మహతో అందజేశారు.ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. దేశానికి త్యాగమూర్తులు చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు.

# సిఎస్ఐ చర్చ్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల స్థానిక సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గురువు ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలలోకెల్లా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశేషమైనదని ఆయన వాక్యోపదేశం చేశారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గురువులు రెవరెండ్ ప్రకాష్, రెవరెండ్ కృపాకర్, కమిటీ సభ్యులు దాసరి సుధీర్ ప్రకాష్ రావు, జయప్రసాద్, వినోద్ ప్రశాంత్ కుమార్, ప్రసన్న కుమార్, చాల్స్ విలియం లక్, ప్రణయ్ కుమార్, జుడా, బెనర్జీ, మార్టిన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జి.జి. కళాశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి కళాశాల లో, అంబేద్కర్ విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రంలోనూ జాతీయ పథకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఉద్యమాలు, ఎన్నో త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, క్రమంగా అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతుందని, యువతే ఈ దేశ సంపద, భవిష్యత్తు అని అన్నారు. ఎన్.సి.సి. విద్యార్థుల వందన గౌరవంను అందుకున్నారు. ఈ వేడుకల్లో కళాశాల ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, కళాశాల అధ్యాపక బృందం, కార్యాలయ బృందం, వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, పరీక్షల నియంత్రణ అధికారి భరత్ రాజ్, వినయ్ కుమార్, అంబేద్కర్ అధ్యయన కేంద్రం ప్రాంతీయ సమన్వయకర్త రంజిత, పీఆర్.ఓ. డాక్టర్ దండు స్వామి, అడిషనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, రమేష్ గౌడ్, కిరణ్ కుమార్, వివేకానంద, లైబ్రేరియన్ పూర్ణచందర్రావు, ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు వెంకటరమణ, సుధాకర్, నరేష్ కుమార్, దస్తప్ప, రజిత, అనసూయ, గంగాధర్, వెంకటేష్ గౌడ్, మోబిన్, శ్రీకాంత్ సూపరిండెంట్ ఉదయభాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింధు జలాలపై చర్చల్లేవ్

(మొదటి పేజీ తరువాయి)..

అవసరాన్ని ప్రధాని మోడీ నొక్కి చెప్పారు. అక్రమ వలసలద్వారా దేశ జనాభాను మార్చేందుకు జరుగుతున్న కుట్ర పట్ల పౌరులను అప్రమత్తం చేశారు. దీనిని సహించబోమని స్పష్టంచేశారు. ఈ సమస్య పరిష్కారానికి భారతీయ పౌరుల జీవనోపాధిని కాపాడేందుకు ఒక హై-పవర్డ్ డెమోగ్రఫీ మిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. సరిహద్దు ప్రాంతాల్లో జనాభా మార్పులు జాతీయ భద్రతకు ముప్పు కలిగిస్తాయని, కొత్త ఘర్షణలకు బీజాలు వేస్తాయని, ఏదేశం కూడా చొరబాటుదారులముందు లొంగబోదని, మనం ఎలా లొంగుతామని ప్రధాని నిలదీశారు.

దేశ ప్రజలకు దీపావళి డబుల్ గిఫ్ట్ : ప్రధాని మోడీ స్వాతంత్రదిన ప్రసంగం సందర్భంగా దేశ ప్రజలకు దీపావళి బహుమతిగా జీఎస్టీ వ్యవస్థలో భారీ సవరణలను ప్రకటించారు. దీనివల్ల చాలా వస్తువులుపై పన్ను పెద్దగా తగ్గడమే కాక, ఎన్నో ఉత్పత్తులపై పన్ను పూర్తిగా రద్దయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం జిఎస్టీ రేట్లు ఐదు ప్రధాన స్లాబ్ లలోకి వస్తాయి. వాటిలో 12 శాతం స్లాబ్ ను తొలగించి, అన్నివస్తువులను 5 శాతం, 18 శాతం వర్గాల మధ్య మారుస్తారు. త్వరలో వివరాలను ప్రభుత్వం ప్రకటిస్తుంది.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948189066